

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 02, జూన్ 2024 16 పేజీలు


## ధాన్యం తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు




**కాటారం, ప్రభాతవార్త**

ధాన్యం తూకాలల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం కాటారం మండలం అంకుశపురం గ్రామ శివారులోని అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ శుక్రవారం దామరకుంట గ్రామానికి చెందిన కొందరు రైతులు తక్కువ తూకం వేస్తున్నారని, దానివల్ల తాము నష్టపోతు న్నామని దరఖాస్తు చేశారని తెలిపారు. అట్టి



## ఇసుక దందా @రాత్రి

- ఆ సమయంలో ఏ అధికారి పట్టించుకోడనేనా ధీమా..!
- రాత్రి మొదలు తెల్లారే వరకు యథేచ్ఛగా ఇసుక రవాణా
- అధికారులు సూచనలతోనే రాత్రులు ఇసుక దందా
- ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్న అక్రమ ఇసుక వాహనాలు
- మైనింగ్ శాఖ అంటూ ఒకటి ఉందా అని ప్రశ్నిస్తున్న ప్రజలు
- అక్రమ ఇసుక దందాను అరికట్టే నాథుడే లేడా అంటున్న ప్రజలు
- రెవెన్యూ, పోలీస్ శాఖల కనుసన్నలో నే అక్రమ ఇసుక రవాణా అంటున్న ప్రజా సంఘాలు
- ఇసుక సూరులకు బంగారు ఘనిగా మారిన ఆకేరువాగు
- ఇదంతా నిత్యం రాత్రిల్లు జరుగుతున్న తదంగం

**నెల్లికుదురు, ప్రభాతవార్త**

తొర్రూరు డివిజన్‌లో ఇసుకా సూరులు రెచ్చిపో తున్నారు. వాగులు, వంకలు, ఏరులని చూడ కుండ అందినంత ఇసుక రవాణాతో సొమ్ము చేసుకో వడానికి దూసుకు పోతు న్నారు. ఈ క్రమంలో డివిజన్‌లో ప్రతిరోజు వందలాధి ట్రాక్టర్లతో అక్రమ ఇసుకను తరలించి సొమ్ముచేసుకుంటున్నారు.అక్రమ ఇసుక రవాణాలో అక్రమార్కులు తనకు నచ్చినవారి ట్రాక్టర్ల మాత్రమే లోడింగ్ ఓకే చెప్పడం,నచ్చని వారిని నో చెప్పడం,ఓకవేళ వారిని కాదని కొత్త ట్రాక్టర్లవారు

16పేజీలో

## నకిలీ పత్తి విత్తనాల పట్టివేత




16పేజీలో

- భారీగా పట్టుపడిన నాసిరకం సీడ్స్
- టాస్క్ ఫోర్స్, గీసుగొండ పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్
- రూ.10లక్షల విలువ చేసే నకిలీ విత్తనాల స్వాధీనం
- అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని సీపీ హెచ్చరిక
- వార్త కథనానికి స్పందన

వార్త ఎఫెక్ట్

**వరంగల్ ప్రతినిధి, వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :**

అమాయక రైతులే టార్గెట్ చేసు కుని జిల్లాలోని పలువురు డీలర్లు, వ్యాపా రులు నకిలీ విత్తనాలు విక్ర యిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం 'బ్లాక్' మార్కెట్ దందా' అనే కథనం వార్త జిల్లా మొదటి పేజీలో ప్రచు రించారు. 'విత్తనాల కోసం అన్నదాత పడిగాపులు తనిఖీలు నామమాత్రమేనని' కథనానికి అధికారులు స్పందించారు. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాల విక్రయ దారులపై కొరడా ఝులి పించారు. పలు ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో నకిలీ విత్త నాలను స్వాధీనం చేసుకున్నారు.

**310 కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం..**


వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడితో పాటు ప్రభుత్వ నిషేధిగత గడ్డి మందును విక్రియస్తున్న మరో నిందితుడితో కలిపి టాస్క్ ఫోర్స్, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా కలిసి ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు పరారీలో











## పదేళ్ల సంబురం

- తెలంగాణ దశాబ్ది వేడుకలకు సర్వం సిద్ధం
- ముస్తాబైన ఓరుగల్లు
- నేడు అమరువీరుల స్తూపం వద్ద నివాళులు
- విద్యుత్తు కాంతులతో జిగేల్‌మంటున్న కార్యాలయాలు
- పార్టీల ఆధ్వర్యంలో వైభవంగా ఉత్సవాలు

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** విరోచిత పోరా టాలు, అమరుల త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్స వాలకు ఓరుగుల్లు ముస్తాబైంది. పదేళ్ల పండుగను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేశారు. తెలంగాణ కల సాకారం చేయడంతో పాటు











# పదేళ్ల సంబురం

మొదటి పేజీ తరువాయి :

దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. 2వ తేదీ ఉదయం 9 గంటలకు ఉత్సవాలను ప్రారంభించేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేశారు.



**ఖిలా వరంగల్ ముస్తాబు..**

ప్రసిద్ధ ఖిలా వరంగల్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం ఉదయం 8.15 గంటలకు వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు,




ప్రజాప్రతినిధులు నివాళులర్పిస్తారు. అనంతరం 9 గంటలకు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అమరువీరుల స్థూపం వద్ద దశాబ్ది ఉత్సవాలు నిర్వహించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ కాంతులతో జిగేల్ మనేలా అలంకరించారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో..**

రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ ఉద్యమ కారులను, ప్రజలను సమన్వయం చేసుకుని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు






ఉత్సవాలను నిర్వ హించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేతలు ఆదేశించారు. ఈక్రమంలో పార్టీ ఆదేశానుసారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతీ గ్రామంలో ఉదయం 8.30గంటలకు జాతీయ జెండా ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభిస్తారు.

**బీఆర్ఎస్ ముందస్తు..**

రాష్ట్ర అవతరించి నేటికి పదేళ్ళ పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వేడుకలను ఆదివారం ఉదయం ప్రారంభించాలని నిర్ణయం తీసుకోగా, బీఆర్ఎస్ అంతకుముందుగా శనివారం సాయంత్రం నుంచే ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. అలాగే ఈ వేడుకలు మూడు రోజుల పాటు నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. ఈ క్రమంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసింది.




## పరిశ్రమల స్థాపనకు సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

**– మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**

*నల్లగొండ అర్బన్, జూన్ 01, ప్రభాతవార్త :*

విద్యావంతులైన నిరుద్యోగ యువతి, యువకులు ప్రభుత్వం నుండి లభించే చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమల స్థాపన కోసం సబ్సిడీలు, ఐటీ రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మడి మోహన్ రెడ్డిలు అన్నారు. శనివారం ఐటి హబ్‌లో ఫైనాన్షియల్ టెక్నాలజీ స్టార్ట్ అప్ కంపెనీ ఆప్టిమెంటర్ ఐటీ కంపెనీని ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఐటీ అభివృద్ధి కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్వరలో ఐటి కంపెనీలను నల్లగొండకు తీసుకురానున్నారని అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ కొల్లోజు రామారావు మాట్లాడుతూ విద్యావంతులైన



నిరుద్యోగ యువతి, యువకులు కేంద్ర ప్రభుతనం నుండి లభించే చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ కమ్ టాక్స్ ఆఫీసర్ దాస్య నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ రమేషన గౌడ్, కౌన్సి లర్లు శంకరయ్య, ఉట్కూరి వెంకట్ రెడ్డి, న్యాయ సలహాదారులు నాగారం అంజయ్య, చార్టెడ్ అకౌంటెంట్ ఆకాష్, యాదగిరి రెడ్డి, మహేష్, సత్తిరెడ్డి, గిరిధర్ రెడ్డి, ఉదయశ్రీ, రజిత, రేణుక, అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 1 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గురువారం హనుమాన్ విజయోత్సవ ర్యాలీలు కన్నుల పండుగగా నిర్వహించారు. మున్సిపాలిటీలోని పాటిమీది ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఆలయ కమిటీ అధ్యక్షులు సందగళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల విప్లవ్, మునుకుంట్ల సత్యనారాయణ, కుక్కల నర్సింహ పెద్ద సఖ్యలో హనుమాన్ భక్తులు తదితరులున్నారు. అదే విధంగా పెరుమాళ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గణపతిపూజ, స్వామి వారి అభిషేకం, అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, ఆలయ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాసచారి, కోశాధికారి పోలోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అన్నమోని చంద్రయ్య, కొలను రాందాస్, దేవ రాజు, పబ్బు రాజు, ముత్యాల భూపాల్‌రెడ్డి, మొగుదాల రమేష్, పెద్దగోని రమేష్, సందగళ్ల సతీష్, ఉబ్బు వెంకటయ్య, చింతల రాజు, బోయ దేవేందర్, మంచికంటి భాస్కర్, దేవ రాజు, మూల సుదీర్, శ్వేతా, ప్రియాంక, కె.రాజగోపాల్, లావణ్య, గోశి సంతోష్, ఎన్నం బాలరాజు, దోర్నాల పద్మరుషి, సుంకి రవి, కర్నాటి జనార్ధన్, కలకుంట్ల శివ, గజ్జల రాజు, రుద్ర యాదగిరి, విశ్వనాథుల శంకరాచారి, ఎక్కలదేవి శివకుమార్ సూర బూమేష్ తదితరులున్నారు.



## సింగరేణి సీఎండీ బలరాంకు పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు

**అత్యుత్తమ పనితీరుకు బహూకరణ**

**ముస్సోరిలో జరిగే సమావేశంలో ప్రధానం**

*భూపాలపల్లి, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాంకు అత్యుత్తమ జాతీయ స్థాయి పురస్కారం లభించింది. ట్రిపుల్ ఐఈ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రీయల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ అవార్డు 2024ను ఎన్ బలరాంకు ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం లోని ముస్సోరిలో శుక్రవారం జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డును సీఎండీ బలరాం తరపున డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పర్సనల్ ఎన్‌వికె శ్రీనివాస్ స్వీకరించారు. సింగరేణి సీఎండీగా ఎన్ బలరాం బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారిగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు. ఆయన చూపిన చొరవతో గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి చరిత్రలో అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి అదే విధంగా రవాణ చేసి సరికొత్త రికార్డును నెలకొల్పింది. అంతే కాకుండా 35,700 కోట్ల రూపా యల టర్నోవర్‌ను సాధించటం జరిగింది. సరికొత్త రికార్డులను సాధించి జాతీయ స్థాయిలో సింగరేణికి మంచి పేరు తీసుకువచ్చారు. ఈ నేప థ్యంలో పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు 2024ను బహుకరించటం జరి గింది. అలాగే కంపనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనబరచిన కంపెనీగా సింగరేణికి ఎక్సలెన్స్ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్య క్రమంలో సింగరేణి సంస్థ నుండి జీఎం టి సురేష్‌బాబు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్, డీజీఎం సీతారాంబాబు, గౌరవ కార్యదర్శి ఏవీవీ ప్రసా ద్‌రాజు పాల్గొన్నారు.

## నేను ప్రమాదకారిని ఈ గుంతను పూడ్చండి

**: సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్**

*బీబీనగర్, జూన్ 1 ప్రభాతవార్త*



బీబీనగర్ పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణపల్లి చౌరస్తా సెంటర్ మూల మలుపులో నాగిరెడ్డిపల్లికి పోయే రోడ్డు ప్రమాదకరంగా ఉన్న రోడ్డు గుంతను పూడ్చాలని శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు గుంతను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీబీనగర్ నుంచి నాగిరెడ్డిపల్లి పోయే బ్రాహ్మణపల్లి చౌరస్తా మూల మలుపు ఉండడంతో రోడ్డు గుంతలు పడి కంకర తేలి ఉన్న గుంతను నెలలు గడుస్తున్నా అధికారులు పటిటంచుకునే పరిస్థితి లేదన్నారు. మూల మలుపులో రోడ్డు ప్రమాదకరంగా మారింత ఇరుకు ఉండటం వల్ల ఒకరి వాహనం వస్తే మరొక్క వాహణం వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. గతంలో కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా కంకర తేలి గుంతలు పడ్డాయని, వెంటనే సరి చేసి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, నాయకులు నోముల ఎల్లారెడ్డి, నోముల బస్వారెడ్డి, చిలుకయ్య, రాజిరెడ్డి, వల్లపు వెంకటరావు తదితరులున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*బీబీనగర్, జూన్ 1 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి అరిగె పోచయ్య, నాయకులు బాషబోయిన పెంటయ్య, వాకిటి సంజీవరెడ్డి, రంగా కృష్ణవేణి గోపాల్‌గౌడ్, బండమీది శ్రీరామ్, దేశం శ్రీకాంత్, వంజాల ఆంజనేయులు, మీసాల నరసింహా, వెంకటేశం, నర్సింహ తదితరులున్నారు.

# ఘనంగా హనుమాన్ జన్మదినోత్సవం

## ఇరుముడులతో తరలి వెళ్లిన దీక్షాస్వాములు

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*



హనుమాన్ జన్మదినోత్సవాన్ని శనివారం గూడూరులో ఘనంగా జరుపుకున్నారు. స్థానికంగా హనుమాన్ దీక్ష తీసుకొని నిత్యపూజలు చేస్తున్న భక్తుల ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామున్నే గూడూరులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద హనుమాన్ హోమం నిర్వహించారు. ఆంజనేయస్వామి గుడిని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు నిర్వహించి హనుమాన్ చాలీసా పారాయణం చేసారు. ప్రధాన వీధుల్లో నగర సంకీర్తన చేపట్టారు. రెండు గంటల పాటు



కొనసాగిన ఈ వేడుక తర్వాత స్థానిక శివాలయానికి తరలివెళ్లిన హనుమాన్ భక్తులు అక్కడ ఇరుముడులు ధరించారు. దీక్షా స్వాముల కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువుల కోలాహలం మధ్య శాస్త్రోక్తంగా ఇరుముడులు ధరించగా వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. దీక్ష విరమణ దిశగా సిద్ధమైన స్వాములు గూడూరు నుండి తిరుపతి, భద్రాచలం, కొండగట్టు క్షేత్రాలకు తరలివెళ్లారు. హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం ఆయా క్షేత్రాల్లో భక్తులు దీక్ష విరమణ చేసి అక్కడ కొలువై ఉన్న దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో గురుస్వాములు మేర్గు మల్లయ్య, బల్సుకూరు సంపత్, దేవేందర్, ఐలయ్య, భాస్కర్, రమేష్, భానుప్రకాష్, జగదీశ్వర్, వంశీకృష్ణ, క్రాంతి, అనిల్, ఉపేందర్, రమేష్‌లతో పాటు హనుమాన్ భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




# యువతిని వేదిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

*చెన్నారావుపేట, జూన్ 1, ప్రభాతవార్త*

పెళ్లి చేసుకోవాలంటూ యువతిని వేదిస్తున్న ఓ యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు. మండలంలోని కాల్‌నాయిక్‌తండా గ్రామానికి చెందిన ఓ యువతిని సంగెం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గుగులోతు నరేందర్ వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. స్నేహంగా ఉన్నప్పుడు దిగిన ఫోటోలతో బ్లాక్‌మేయిల్ చేశాడన్నారు. పెళ్లి చేసుకోక పోతే ఫోటోలు చూపించి బెదిరిస్తున్నాడన్నారు. కాగా యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యువకుడు నరేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు.

# విత్తనాల దుకాణాల్లో అధికారుల తనిఖీలు

*గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త*



గూడూరులోని పలు విత్తనాల దుకాణాలను వ్యవసాయ, పోలీసు అధికారులు శనివారం సంయుక్తంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించే విధంగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఆయా దుకాణాల్లో అందుబాటులో ఉన్న విత్తనాల సంచులను పరిశీలించి, సంబంధిత ఇన్వాయిసులు, స్టాక్ రిజిష్టర్లు, బిల్‌బుక్కులు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా విత్తన విక్రయ వ్యాపారులకు అధికారులు పలు సూచనలు చేసారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనల గురించి వివరించారు. విత్తనాలు ఖరీదు చేసిన రైతులకు రశీదులు తప్పనిసరిగా ఇవ్వాలని, విత్తన చట్టాలకు లోబడి మాత్రమే విక్రయాలు జరపాలని ఆదేశించారు. ఇందుకు భిన్నంగా వ్యవహరించే వ్యాపారులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయశాఖ ఎడిఎ లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయాధికారి రాకేష్, సిఐ బాబురావు, ఎస్ఐ నగేష్‌లు ఉన్నారు.

# నేడే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

## -ఏళ్లు గడిచిన ఆవిష్కరణకు నోచుకోని అమరవీరుల స్తూపం

## -తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ఆవిష్కరించేనా...!

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

తెలంగాణ ఏర్పాటు దశాబ్ద ఉత్సవాలు జరుగుటకు సర్వం సిద్ధమైన.. అమరవీరుల స్తూపం ఆవిష్కరణకు నోచుకోకపోవడంతో నిరసన వ్యక్తం అవుతుంది.

### -అమరవీరుల స్థూపం భూమి పూజ

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకకు ఎగిసిన ఉద్యమ పోరాటంలో మండల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమకారుల పోరాట పటిమను రాష్ట్ర అగ్ర నాయకుల మన్ననలు పొందిన.. అప్పటి మండల జేఏసీ వందరోజుల నిరాహార దీక్షలకకు గుర్తుగా తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డి అధ్యక్షతన మండల జేఏసీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకొని 2010లో తెలంగాణ అమరవీరుల స్థూపం ఏర్పాటుకు భూమి పూజ జరిగింది.

### -అమరవీరుల స్థూపాన్ని సందర్శించిన అగ్ర నాయకులు

తెలంగాణ యుద్ధ నౌక గద్దర్ మాణిక్య పూర్ గ్రామంలో జరిగిన దుంధాం కార్యక్రమానికి హాజరై అమరువీల స్థూపాన్ని సందర్శించారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఉస్మానియా విద్యార్థులు సందర్శించారు. అప్పటి బీఆర్ఎసన అగ్ర నాయకులు ఈటెల రాజేందర్, కేటీఆర్, నారదాసు లక్ష్మణ్, రాష్ట్ర జేఏసీ నాయకులైన కోదండరాం, జయశంకర్, మాలపల్లి లక్ష్మణ్, హరిగోపాల్, వేణుగోపాల్, కోదండరాం, జయశంకర్, మాలపల్లి లక్ష్మణ్, హరి గోపాల్, వేణుగోపాల్, గాయకుడు రచయిత దేశపతి శ్రీనివాస్ తదితర అగ్ర నాయకులు సందర్శించారు. తెలంగాణలోనే అతిపెద్ద అమరవీరుల




స్థూపాన్ని ఏర్పాటు చేసిన మండల జేఏసీ నాయకులు విరాళాలు సేకరణలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు కూడా అమరవీరుల స్తూపం నిర్మాణానికి భాగ్యస్వాములయ్యారు.

### -ఆంధ్ర పాలకుల చిన్న చూపుపై విప్లవత్మక దాడి చేసిన జేఏసీ

తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని చిన్న చూపు చూస్తా ఆంధ్ర పాలకులపై ఇక్కడి జేఏసీ నాయకులు అప్పటి మంత్రి అయిన శిల్పా మోహన్ రెడ్డిపై విప్లవాత్మక దాడి చేసిన ఉద్యమకారుల 43 మందిపై కేసు నమోదు అయ్యి జైలు కెళ్ళడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం పోరాటంలో భీమదేవరపల్లి జేఏసీ నాయకులకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడి ఉద్యమ పోరాటమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్ఫూర్తినింపిందని, అప్పటి రాష్ట్ర నాయకులు మెచ్చుకున్నారు. ఏళ్ల గడిచిన ఆవిష్కరణకు నోచుకోని అమరవీరుల స్తూపం ఇప్పటికైనా గత ప్రభుత్వం నాయకులు మరిచిన అమరవీరుల స్తూప ఆవిష్కరణను ఇప్పటి నాయకులైన ఆవిష్కరిస్తారని ఆశతో ఉద్యమకారులు అమరవీరుల కుటుంబీకులు ఎదురుచూస్తున్నారు.

# ప్రాణం తీసిన రూ.59 బిర్యానీ లొల్లి

*వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:*

ఇద్దరు స్నేహితుల మధ్య రూ.59 విలువగల బిర్యాని విషయంలో తలెత్తిన వివాదం ఒకరి నిండు ప్రాణం బలికొరింది. వరగల్ లేబర్ కాలనీ గాంధీ నగర్‌లోని బిర్యానీ సెంటర్‌లో ఇద్దరు యువకులు ప్రేమ్ సాగర్, అరవింద్‌లు శనివారం మధ్యాహ్నం లేబర్ కాలనీలోని ఒక హోటల్లో బిర్యాని తిన్నారు. తిన్న తర్వాత ప్రేమ్ సాగర్ రూ.59 బిరియానికి రూ.60 ఫోన్ పే చేశాడు. ఇది చూసిన అరవింద్ రూ.59 ఉన్న బిర్యానీకి రూ.60 కొడతావా నువ్వు, రూపాయి ఎక్కువ కొట్టే మొగోడివా అని ఇద్దరు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ప్రేమ్ సాగర్‌ను అరవింద్ నెట్టివేయగా ప్రమాదవశాత్తు కిందపడిన ప్రేమ్ సాగర్ చిన్న మెదడు చిట్లి అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే చేరుకున్న మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# భారీ స్థాయిలో పోలీసులకు పట్టుబడిన నకిలీ పత్తి విత్తనాలు

*సంగెం, జూన్ 1, ప్రభాతవార్త:*

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠాలోని సభ్యుడితో పాటు ప్రభుత్వనిషేదిత గడ్డి మందును విక్రయిస్తున్న మరో నిందితుడితో కలిసి టాస్క్‌ఫోర్స్,సంగెం పోలీసులు సంయుక్తంగా కలిసి ఇద్దరు నిందితులను ఆరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు పరారలో ఉన్నారు. ఈ రెండు సంఘటనల్లో పోలీసులు సుమారు 10లక్షల విలువలైన 310 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, రెండు సెల్‌ఫోన్లు, లక్ష పదివేల రూపాయల విలువగల 122 లీటర్ల నిషేదిత గడ్డి మందులను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఈ ఆరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా వివరాలను వెల్లడిస్తూ గాంధీనగర్, సంగెం మండలం, వరంగల్ జిల్లాకు చెందిన నిందితుడు



కోడూరి శ్రీనివాసరావు తనకు వరసకు మామ అయిన సూర్యపేట జిల్లా తిరుమలగిరి ప్రాంతానికి చెందిన నగా మల్లేశ్వర్‌తో కల్సి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నట్లు సమాచారం.పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టారు.

# మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలి

**-ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకోవాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*మహాదేవపూర్ (కాటారం), జూన్ 1, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, ఎంపిడిఓతో కలిసి మహాదేవపూర్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మత్తు పనుల పురోగతిని పరిశీలించారు. ఎల్కేశ్వరం గ్రామంలోని ఎంపిపియస్ పాఠశాలలో 3.85 లక్షలు, మండల పరిషత్ పాఠశాలలో 3.94 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తులన, బొమ్మాపూర్ గ్రామంలోని జెడ్పిహెచ్‌యస్ పాఠశాలలో 3.20 లక్షల రూపాయలతో చేపట్టిన పనులను తనిఖీ చేశారు. కెజిబివిల్లో బాలికల రక్షణ కోసం చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం ఆగస్టు 15 వరకు యుద్ద ప్రాతిపదికను పూర్తి చేయాలని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో



మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను జూన్ 20 వ తేది వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. చేపట్టిన మరమ్మత్తు పనులకు అదనపు నిధులు కొరకు ప్రతిపాదనలు అందచేయాలని అన్నారు. పాఠశాలల్లో మంచినీరు, విద్యుత్ మరుగుదోడ్లు, హ్యాండ్ వాష్ లేని పాఠశాలలు ఉండొద్దని అన్నారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని విఓలను ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచడంతో పాటు నాణ్యతా ప్రమాణలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం మహాదేవపూర్ ఎంపిడిఓ కార్యాలయంలో పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతిని పనులు పూర్తిచేసే గడువును మండలంలోని ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్లు, కాంట్రాక్టు పనులు చేపట్టిన వివోలతో సమీక్ష నిర్వహించారు. మహాదేవపూర్ మండలంలో మొత్తం 26 ప్రభుత్వ పాఠశాలల్లో 3 జడ్పిహెచ్‌యస్, ఒక కేజిబివి ఉండగా 26 పాఠశాలల్లో ఒక కోటి నాలుగు లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి రెండు రోజుల ముందే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. వచ్చే ఆగస్టు 15 వరకు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మౌలక వసతులు ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా పేరుపోందేలా పాఠశాలలను తయారు చేయాలని అన్నారు. పాఠశాలలు తనిఖీకి ఎప్పుడైనా సెంట్రల్ టీం వచ్చినా పిల్లలకు అన్ని వసతులను ఏర్పాటు చేశామని గర్వంగా చెప్పుకునేలా ఉండాలని కలెక్టర్ అన్నారు. అదనంగా పాఠశాలల్లో తరగతి గదులు గాని కిచెన్ షెడ్స్ కానీ ఇతరత్ర ఏ పని అయిన సెకండ్ ఫేస్‌లో కవర్ చేస్తామని అన్నారు .అంతకుముందు రెండు పాఠశాలల్లో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా కుట్టించిన స్కూల్ యూనిఫామ్స్ ధరించి చిన్నారులు జిల్లా కలెక్టర్ కు పూలతో స్వాగతం పలికారు. వారితో పాటు డిఆర్‌డిఓ నరేష్, డిఈఓ రాంకుమార్, తహసీల్దార్ ప్రహ్లాద్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, పంచాయితీ రాజ్ డిఈ సాయిలు, ఏఈ రవీందర్ పాఠశాలల హెడ్ మాస్టర్లు, విఓలు పాల్గొన్నారు.




## ఘనంగా హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు

**-యాగం నిర్వహించిన అర్చకులు**

*కాళేశ్వరం, జూన్ 1, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాళేశ్వరం శనివారం రోజున హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద గురు స్వామి మాడుగుల బాపు శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ మాలదారణ స్వాములు ఉదయం 4 గంటలకు నగర సంకీర్తనతో జెండను గోదావరి స్నానం చేయించి దేవాలయం వద్ద గల రావి చెట్టుకు ధ్వజారోహణం చేశారు అంజనేయ స్వామికి పంచామృతం మన్యాసుక్త పూర్వక అభిషేకం, అనంతరం యాగం, పూర్ణాహుతి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు మహేంద్రశర్మ, మాడుగుల పవన్ శర్మ, మాలధారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు

*గణపురం, జూన్ 1, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని గణప సముద్రం దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చిన వారికి ఆలయ అర్చకులు వేణుగోపాలచార్యులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే గణపసముద్రం సరస్సు కట్టను మరమ్మతులు చేయించి కట్టపై సిసి రోడ్డు వేయిస్తామని తెలిపారు. అదేవిధంగా మంచి రోజులు రాగానే హనుమాన్ దేవాలయాన్ని కొత్త హంగులతో నిర్మించేందుకు కృషి చేస్తామని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



రేపాక రాజేందర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు బోనాల రాజమౌళి, కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా, పింగిలి సాధన్ రెడ్డి, ఎంపీటీసి మోటపోతుల శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ, గోశాల మహేష్, పరకాల సన్నీ, గాజర్ల చింటూ, మాదాసు వరుణ్, బోయిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

**-స్వామివారికి ప్రత్యేక పూజలు, మహా అన్నదానం**

**-భారీగా తరలివచ్చిన భక్తులు**

*గణపురం, జూన్ 1, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు కట్టపైన కొలువైన దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితులు ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేయగా గణపురం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు బోనాల రాజమౌళి ఉమారాణి దంపతులు ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-సిపిఎం పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు**

*కాటారం, జూన్ 1, ప్రభాతవార్త*

కాటారం మండల కేంద్రంలో ఇసునం మహేందర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 14, 15, తేదిలలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదానికి తమ వంతుగా ఆర్థికంగా సహాయ సహాకారాలను, విరివిగా విరాళాలు ఇచ్చి భవిష్యత్తు పోరాటాలకు తోడ్పాటు అందించాల్సిందిగా సిపిఎం జయశంకర్



భూపాలపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాల్లో పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పోరాటాల నిర్వహిస్తుందని, పట్టాలు ఇవ్వాలి అని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సింగరేణి బొగ్గు రంగం రక్షణ కోసం, రైతుల గిట్టుబాటు ధర, పెంచిన పెట్రోలు, డీజీలు, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, మహిళా, యువజన, విద్యార్థి దళిత, గిరిజన సమస్యల సాధన కోసం పోరాడిందని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుండి, వికలాంగుల పెన్షన్ దారుల సమస్యల సాధన కోసం పోరాడిందని తెలిపారు. జిల్లాలో రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, జిల్లాలో సాగునీరు, తాగునీరు సమస్య పరిష్కరిం చాలని పోరాటాలు చేసిందని, భవిష్యత్తులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివృద్దికి పోరాడుతున్న సిపిఎం ను ఆదరించి విరాళాలు ఇచ్చి 2024 జూన్ 14, 15న జరిగే రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదానికి భవిష్యత్తు పోరాటాలకు ఆర్థికంగా సహకరించాలని కోరుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్, మండల కార్యదర్శి ఆత్కురి శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులు శ్రీలత, బొడ్డు కిషోర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

*భూపాలపల్లి, జూన్01, ప్రభాతవార్త*

వర్షాకాలంలో విత్తనాల కొనుగోలు విషయంలో రైతులకు అవగాహన కల్పించటం జరుగుతుందని భూపాలపల్లి మండలం దీక్షకుంట కస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పోలు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న క్రమంలో రైతులు వరి, పత్తి, మిర్చి పంటల సాగు నిమిత్తం విత్తనాలను కొనుగోలు చేసుకుంటారని, నాణ్యత కలిగిన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించటం జరుగుతుందన్నారు. లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, తీసుకున్న విత్తనాలను తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. కొనుగోలు సమయంలో రసీదుపై ధర, విత్తన కంపనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్ ఉండే విధంగా చూసుకొని పంట కాలం పూర్తయ్యే వరకు రసీదును దాచుకోవాలని కోరారు. దిగుబడి వచ్చేవరకు పంటకాలం అయిపోయే వరకు రసీదును భద్రపరచుకోవాలని, పక్క జిల్లా, రాష్ట్రం నుండి తీసుకవచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినచో సమాచారం ఇవ్వాలని కోరారు. నకిలీ విత్తనాలను కొనుగోలు చేయరాదని, ఒకవేళ ఎవరైనా అమ్మినట్లు గుర్తిస్తే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

# కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తే ఊరుకోం

**-విశిష్టత తెలియకుండా**
**కేసిఆర్‌పై కుట్రతో వింత పోకడ**
**-కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్**

*హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అధికార చిహ్నంలో వరంగల్ కళాతోరణాన్ని తొలగిస్తామనే ప్రభుత్వ నిర్ణయంపై రోజురోజుకు నిరసనలు పెరుగుతున్నాయి. కాకతీయ యూనివర్సిటీ భారత రాష్ట్ర సమితి విద్యార్థి భాగం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కాకతీయ కళాతోరణాన్ని రాజముద్ర నుంచి తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం కేయూ మొదటి గేటు ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించిన బీఆర్ఎస్వీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేసిన అనంతరం ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనానికి



ప్రయత్నించగా పోలీసులకు, బీఆర్ఎస్‌వీ విద్యార్థుల మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పీకేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్‌చంద్ర మాట్లాడుతూ .. తెలంగాణ రాజముద్రలో కాకతీయ తోరణం తొలగించడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని, ఈ ప్రాంత శిల్పకళ కళావైభవానికి, సాంప్రదాయాలకు ప్రజా రంజకపాలనకు, నిలువెత్తు నిదర్శనం కాకతీయ కళాతోరణం అని, కాకతీయ కళా తోరణానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, చరిత్ర తెలియకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని, కేసిఆర్ మీదున్న ద్వేషంతో ఆయన ఆనవాళ్ళు లేకుండా చేయాలనే అవివేకంతో కాకతీయ తోరణం జోలికి వస్తే, ఏదైతే కాకతీయ యూనివర్సిటీ వేదికగా సబ్బండ వర్ణాలను ఏకం చేసి తెలంగాణ మలిదశ ఉద్యమం జరిగిందో, అదే తరహాలో ఇదే యూనివర్సిటీ వేదికగా మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కళాతోరణాన్ని తొలగిస్తుంటే వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు నోరు విప్పకపోవడం సరైన విధానం కాదని, వరంగల్ జిల్లా ప్రజలకు కాకతీయ కళాతోరణంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్పందించకుంటే త్వరలోనే మంత్రులు, ఎమ్మెల్యేలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్యకిరణ్, అర్బన్, రూరల్ కో.ఆర్డినేటర్‌లు గంట్రకోట రాకేష్‌యాదవ్, పిల్లల నాగరాజు, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి, అర్షం మధు, బీఆర్ఎస్‌వీ నాయకులు పస్తం అనిల్, కళ్యాణ్, చిర్రా ప్రకాష్, రాకేష్, సేహిత్, ముజయితిన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## స్పోర్ట్స్ మీట్-2024 పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న స్పోర్ట్స్ మీట్ 2024 సంబంధించిన పోస్టర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు శనివారం ఆవిష్కరించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వం కలిగి ఉన్న సభ్యులకు ఈ నెల 7, 8, 9, 10 వ తేదిలలో క్రికెట్, వాలిబాల్, షటిల్ క్యారం, చెస్ పోటీలను నిర్వహించాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా ఇప్పటికి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న సభ్యుల పేర్ల నమోదుకు ప్రకటన చేసి, వచ్చిన పేర్లతో కూడిన జాబితాను క్రీడా అంశాల వారిగా డ్రాలు తీశారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల బాధ్యులు, సీనియర్ జర్నలిస్టులు, వివిధ పత్రిక ఛానళ్ల ప్రతినిధులు, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మూతపడిన ప్రతి పాఠశాలను తెరిపించాలి

**-టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి**


*హనుమకొండ ఎడ్యుకేషన్,మే 01, ప్రభాతవార్త :*



రాష్ట్రంలో మూతపడిన ప్రతి పాఠశాలను తెరిపించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకటరెడ్డిను కలిసి మూతపడిన ప్రతి పాఠశాలను తెరిపించే విధంగా కార్యాచరణ చేపట్టాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ .. గడిచిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6వేల పాఠశాలలు మూసి వేయపడ్డాయని, అలాగే సుమారు 6వేల ఉపాధ్యాయ పోస్టులు డీఈవో పూల్లో పెడుతున్నామనే పేరుతో అనధికారికంగా వాటిని కనుమరుగు చేశారన్నారు. టీపీటీఎఫ్ విద్యా పరిరక్షణ కమిటీ పక్షాన అనేక మార్లు సర్వే నిర్వహించి పాఠశాల మూత వల్ల పేద బలహీన వర్గాల పిల్లలు బడికి దూరమై విద్యను పొందలేకపోతున్నారని, ప్రైవేటు పాఠశాలలో చేర్చినప్పటికి ఆర్థిక భారాన్ని మోయలేకమధ్యలో మానిపిస్తున్నారని అన్నారు. ప్రతి పాఠశలను తెరిపిచేందుకు విద్యార్థులు నమోదు పెంచుటకు జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కమిటీలు వేసి ప్రభుత్వం విద్యారంగ ప్రతిష్టతకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. మూతపడిన ప్రతి పాఠశాలను తెరిపించుటకు ప్రత్యేక కార్యాచరణను తయారు చేసి షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు డాగల సారయ్య, జిల్లా నాయకులు ఇప్పకాయల కుమారస్వామి, బోడచక్రునాయక్, పాలకుర్తి సదానందం, తదితరులు ఉన్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

*ప్రభాతవార్త-సుబేదారి:*



తెలంగాణ అమరులకు నివాళ్లర్పిస్తూ గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ అమరజ్యోతి వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కొవ్వత్తుల ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. వారితో పాటు మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, ఇండ్ల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు బీరెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జోరిక రమేష్, బండి రజినీకుమార్, పులి రజనీకాంత్, పోలెపల్లి రామ్మూర్తి, దర్శన్‌సింగ్, ప్రశాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

*పరకాల, జూన్ 1, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలో శనివారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండే స్వామివారి సేవలో భక్తులు పోటెత్తారు. పట్టణంలోని దక్షిణ ముఖ అంజనేయస్వామి, భక్తాంజనేయ స్వామి, కుంకుమేశ్వర ఆలయంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీఆంజనేయస్వామి ఆలయాలకు భక్త జనం పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. లోకకల్యాణం కోసం స్వామివారి సన్నిధిలో హోమాలు నిర్వహించారు. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన శనివారం ఈ పర్వదినం రావడంతో పలు ఆంజనేయస్వామి వారి ఆలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. ఉదయం స్వామివారికి పాలాభిషేకాలు, ఆకుపూజలు, సింధూరంతో పూజలు భక్తుల గోత్రనామాలతో నిర్వహించారు. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన వడలు, అప్పాలు నైవేద్యంగా భక్తులు స్వామివారికి సమర్పించారు. మండలంలోని మల్లక్కపేట భక్తాంజనేయ స్వామివారి ఆలయంలో అర్చకులు కాటూరి జగన్నాథచార్యుల ఆధ్వర్యంలో పూజాలు నిర్వహించారు. పట్టణంలోని వెలమవాడ దక్షిణ ముఖ అంజనేయ స్వామి వారికి ఆకుపూజలు నిర్వహించారు. పట్టణంలోని మనుమంతుని ఆలయాలు స్వామివారి నామస్మరణతో మారుమ్రోగాయి.

## టిఎస్ఆర్టీసిలో బ్రెడ్ విన్నర్ కోటాలో రిక్రూట్మెంట్ అయిన కార్మికులకు వెంటనే పర్మినెంట్ చేయాలి

**-ఏఐసిటియు హన్మకొండ జిల్లా కన్వీనర్ ఎమ్మెస్‌రావు**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

టిఎస్ఆర్టీసిలో ఏ చట్టంలో లేని విధంగా ఏ డిపార్ట్మెంట్లో లేని విధంగా బ్రెడ్ విన్నర్ కోటాలో రిక్రూట్మెంట్ అయిన కండక్టర్లు, ఆర్టీసి సెక్యూరిటీ కానిస్టేబుళ్లు, గ్యారేజీలో శ్రామిక్‌లను బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంట్రాక్టు బేసిక్‌పై వారిని రిక్రూట్మెంట్ ఏసుకొని నెలకి 15వేల చొప్పున జీతం ఇస్తూ మూడు సంవత్సరాల కాంట్రాక్టు కార్మికులుగా చేయాలని తదనంతరం వారికి ఎగ్జామన పెట్టి క్వాలిఫై అయిన వారిని పర్మినెంట్ చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించి జీవో జారి చేసింది. ఇది కార్మిక చట్టానికి వ్యతిరేకం, ఎక్కడా లేనివిధంగా ఏ డిపార్టుమెంట్లో లేని విధంగా ఈ జోవోను గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆదేశాలతో వీసీ అండ్ ఎండి సజ్జనార్ ఈ జీవోను ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో సర్వీసులో ఉండి చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు, మెడికల్ ఆన్ ఫిట్ అయిన ఉద్యోగుల పిల్లలకు రిక్రూట్మెంట్ చేసిన వెంటనే రెగ్యూలర్ పోస్టతోనే స్టార్టింగ్ బేసిక్‌తో ఉద్యోగ నియామకం ఉండేది. ఈ నియామకాన్ని బిఆర్ఎస్ ప్రబుత్వం రద్దుచేసి సజ్జనార్ ఎండిగా వచ్చిన తర్వాతనే ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. ఇలా రిక్రూట్మెంట్ అయిన కండక్టర్లు, సెక్యూరిటీ కానిస్టేబుళ్లు, శ్రామికులు సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది వరకు ఉండవచ్చునని తెలుస్తుంది. ఏది ఏమైన ప్రబుత్వం చట్ట వ్యతిరేక నిర్ణయాలను వెంటనే రద్దు చేసి గత ప్రభుత్వం చేసిన తప్పులను ఈ ప్రభుత్వంలోనైనా సవరించి వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని ఏఐసిటియు హనుమకొండ జిల్లా కన్వీనర్ ఎమ్మెస్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు త్వరలో ఏఐటియుసి నాయకత్వంలో ఆర్టీసి రెగ్యూలర్ కార్మికుల బ్రెడ్ విన్నర్ కోటాలో పనిచేస్తున్న కార్మికులు పడుతున్న బాదలను స్వయంగా ముఖ్యమంత్రికి, రవాణా శాఖ మంత్రికి, వీసీ అండ్ ఎండికి తెలియజేస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రబుత్వం ప్రవేశపెట్టిన ఈ జీవో వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం జీవో రద్దయ్యే వరకు ఏఐసిటియు న్యాకత్వం కార్మికుల పక్షాన పోరాడుతుందని దివంగత మాజీ శాసన సభ్యులు మద్దికాయల ఓంకార్ నాయకత్వంలోని ఎంసిపిఐ(యు) అనుబంధ కార్మిక రంగం ఏఐసిటియు రాష్ట్ర నాయకులు హన్మకొండ జిల్లా కన్వీనర్ ఎమ్మెస్ రావు అన్నారు.

## కడియం కావ్య విజయం ఖాయం

**-బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రాజక్**

*పరకాల, జూన్ 1, ప్రభాతవార్త*

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య విజయం ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రాజక్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తప్పనిసరిగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తారని తెలిపారు. గతంలో ఉన్న ప్రభుత్వం చేసిన ఆలోచిత విధానాలు కారణంగా రాష్ట్ర బడ్జెట్ పూర్తిగా లోటులో ఉందని అయినప్పటికీ ఇచ్చిన వాగ్ధానాలను తప్పనిసరిగా అమలు చేస్తారని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య తెలంగాణ ఆడబిడ్డ అని మన ఆడబిడ్డను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ మహిళలు అందరూ ఆదరించారని, ఆమెకు భారీగ ఓట్లు వేశారని మెజారిటితో గెలువబోతుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఏమి చేయాలో వారికి తెలుసునని ప్రజలను ఆదరించే గొప్ప మనసున్న వ్యక్తి అని, ఆమె గెలుపొందుతే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందేలా కృషి చేస్తుందని తెలిపారు.

## అంబరాన్నంటిన హనుమాన్ జయంతి వేడుకలు

### భక్తులతో కిటకిటలాడిన హనుమాన్ దేవాలయాలు



**సత్తుపల్లి, జూన్ 01, ప్రభాతవార్త:**
హనుమాన్ జయంతి వేడుకలు సత్తుపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు అంబరాన్నంటేలా





ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం నుండి అంజన్నకు అభిషేకాలు, అష్టోత్తరాలు, సింధూర తైలంతో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసాలతో, జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ మారు మ్రోగాయి. సత్తుపల్లి పట్టణంలోని మెట్ట ఆంజేయస్వామి ఆలయం, రాజీవ్‌నగర్‌లోని అ భయాంజనేయ స్వామి వారి ఆలయం, హనుమాన్ నగర్‌లో ప్రశన్నాంజనేయ స్వామివారి ఆలయం, అయ్యగారి పేట హనుమాన్ ఆలయాలతో పాటు మండల పరిధిలోని కొత్తూరు, సిద్దారం, గంగారం, కాకర్లపల్లి, తుంబూరు,స దాశివునిపాలెం, కిష్టారం గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అంజరాన్నంటేలా నిర్వహించారు. రాజీవ్‌నగర్‌లో చిలుకూరి హరికృష్ణారెడ్డి, దీప్తి దంపతుల నేతృత్వంలో మందపాటి అనీల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఆలయ పూజారి, ఆచార్యుల ఆధ్వర్యంలో పుష్పాభిసేకం, అష్టోత్తర నామాలు నిర్వహించారు. నిమ్మగడ్డ రజని, ఆర్. లక్ష్మీ, ప్రభావతి, మందపాటి శారద, యామిని, వెంకట నాగ మహాలక్ష్మీలు హనుమాన్ చాలీసా, శ్రీరామ అష్టోత్తరాన్ని పఠించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో రామిశెట్టి కృష్ణ, ఆర్‌విఆఆర్, ఎన్. శ్రీకాంత్, హరి, చ రణ్, వర్మ, హరీశ్, సాయి, ఓబిశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గంగారంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు :

మండల పరిధిలోని గంగారం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఆంజనేయ స్వామివారి దేవాయంలో శనివారం హనుమాన్ జయంతి వేడకల్లో అంబరాన్నంటేలా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్నకు ఉదయం పంచామృతాలు, సింధూరం, తమలపాకులతో అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షులు దాసరి వెంకట రామిరెడ్డి (చిట్టి నాయన) తనయుడు వ్యాపార వేత్త, మండల కాంగ్రెస్ నాయకుడు, దాసరి మధు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వారి అనుచరులు పోలగట్ల చెన్నకేశ్వరరావు, కావేటి అప్పారావు, కరాటే రమేష్, జల్లిపల్లి వాసు, కర్నాటి వెంకట్రావు, యామాల ముత్యాలరావు, ఎస్ వెంకటేశ్వరావులు తదితరుల ఆధ్వర్యంలో దాదాపు 2వేల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎం. మోహనాచారి, బాలాజీ , కోటమర్తి జవహర్‌లాల్, కోటమర్తి రమేష్, పాకనాటి రాములు, సమయవంతుల బ్రదర్స్, బండారు జగదీష్, మనోజ్, ఊకే ధర్మారావు, షేక్. సుభానీ, బత్తుల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ధి ఉత్సవాలకు ముస్తాబైన కామేపల్లి

**కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :**
కామేపల్లిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు ముస్తాబైయ్యాయి.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకుని కన్నుల పండుగగా అంబరాన్నంటే రీతిలో ఉత్సవాలను ఆదివారం నిర్వహించుటకు గాను కార్యాలయాలను ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో ముంచెత్తారు.ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను అధికారం యం త్రాంగం శనివారమే పూర్తి చేసింది.కామేపల్లి మండల పరిషత్,తాహాశీల్ధార్ కార్యాలయం,పిహెచ్‌సి,రైతువేదిక, గ్రంధాల యం నులన్నిరంగాల్లో ముస్తాబుచేసి విద్యుత్ దీపాలతో ముంచెత్తారు.

## నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబు



**దమ్మపేట రూరల్ ,జూన్ 1 ప్రభాతవార్త :**
ఆగష్టు 15 అనగానే స్వాతంత్రదినోత్సం అని క్షణాల్లో ఎలా గుర్తుకు వస్తుందో తెలంగాణ ప్రజలకు “ జూన్ 2 ” అనగానే తెలంగాణ స్వరాష్ట్ర సాధన దినోత్సవం అని ఎంతటి వారికైనా గుర్తుకు రావాల్సిందే. తెలంగాణ సాధించి నేటికి 10 సంవత్సరాలు కావడంతో “తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ” ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించడానికి అన్ని విధాలుగా ముస్తాబులు చేశారు. మండలంలో ఉన్న పోలీస్ స్టేషన్,తహాశీల్దార్,యంపిడివో కార్యాలయం, ఐకెపి, వ్యవసాయ , మహిళా సంక్షేమ శాఖ, విద్యుత్, విద్యా, పంచాయితీ కార్యాలయం, వసతి గృహాలు,ఉధ్యావనశాఖ, బ్యాంకులు, మార్కెటింగ్ శాఖ, ఇలా ఒక టేమిటీ అన్నీ ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ కాంతులతో అలంకరించారు. జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ తల్లికి జేజేలు పలకడానికి సిద్దం అయ్యారు.

## వాసవి దేవాలయంలో హనుమాన్ చాలీసా



**అశ్వారావుపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో హనుమత్ జయంతి వేడుకలను పురష్కరించుకొని శనివారం సాయంత్రం హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హనుమత్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ నేపధ్యంలో ఇటీవల విడుదల కాబడిన ఇంటర్ తదితర పరీక్షా ఫలితాలలో 90శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులు తోకల లక్ష్మి వైష్ణవి, శీమకుర్తి లిఖిత్ సాయి, జయవరపు లక్ష్మి ప్రియాంక, పెద్దమల్ల గీతశ్రీ మాధురి, కొండా విష్ణుప్రియ, కుంచం మోహిత, సుగ్గల కుష్వాన్త్, పెద్దమళ్ళ షర్మిల సాయి తదితరులను ఆలయ ప్రాంగణంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొనగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు శీమకుర్తి శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు జల్లిపల్లి లోక్‌నాథ్ గుప్త, వాసవిక్లబ్ అధ్యక్షుడు జల్లిపల్లి దేవరాజ్, వాసవి అమ్మవారి ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలతో రైతు సంఘ రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశం



**దమ్మపేట, జూన్ 1 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రైతు సంఘాల రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా అమలు విధానాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ప్రణాళిక బోర్డు చైర్మన్ చిన్నారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కోదండ రెడ్డి, అన్వేష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సిపిఐ రైతు సంఘం పశ్య పద్మ, సిపిఎం రైతు సంఘం సాగర్, రైతు స్వరాజ్య వేదిక కన్నెగంటి రవి, విస్సా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## 30 కేజీల నిషేదిత గంజాయి పట్టివేత

### - ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు



**పాల్వంచ క్రైం, జూన్ 1 - ప్రభాతవార్త:**
ఒరిస్సా రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న నిషేదిత గంజాయిని ఆల్వంచ పట్టణ పోలీసులు శనివారం సాయంత్రం పట్టుకున్నారు. ఒరిస్సా నుంచి విజయవాడకు 30 కేజీల గంజాయిని రెండు బ్యాగుల్లో తరలిస్తున్నారు. వీటి విలువ సుమారు రూ.7.50 లక్షలు ఉంటుంది. పాల్వంచ పట్టణ ఎస్సైలు బాణాల రాము, స్వప్నల ఆధ్వర్యంలో శనివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కేటీపీఎస్ సీ కాలనీ గేటు వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వెంటనే ఎస్సై వారి వద్దకు వెళ్లి వివరాలు అడుగగా వారు కంగారుపడి తమ వదనద ఉన్న బ్యాగులు పట్టుకొని పరిగెత్తారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వారిని విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వెంకట్రావ్, కార్తీక్ అనే ఇద్దరు రెండు బ్యాగుల్లో 30 కేజీల గంజాయిని విజయవాడకు తరలిస్తున్నట్లు చెప్పారు. పంచుల సమక్షంలో తూకం వేసి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**తల్లాడ, జూన్ 01, ప్రభాతవార్త**
హనుమాన్ జయంతి సందర్భంగా తల్లాడ, మల్లారం, నారాయణపురం గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో అంజనాపురంలోని ఆంజనేయస్వామి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. జయంతిని పురస్కరించుకుని మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో



అంజనాపురం వద్ద ట్రాఫిక్ స్థంభించింది. ఈ సందర్భంగా భక్తులు పూజా కార్యక్రమాలనంతరం అన్నదానం నిర్వహించారు.

# నిర్లాక్ష్యంలో అధికారుల తీరు

## వృధాగా పోతున్నా మిషన్ భగిరధ నీరు
## నిరుపయోగంగా మంచి నీటి బోరు

ప్రభాతవార్త కన్నాయిగూడెం

బుట్టాయిగూడెం గ్రామ పంచాయితి పరిధిలో మిషన్‌భగిరధ వాటర్ ట్యాంక్ పైపుల వద్ద లీకేజి ఉండటం వల్ల మిషన్ భగిరధ నీరు కొన్ని నెలల నుండి వృధాగా పోతుంది. సంబందిత గ్రామ పంచాయితి, మిషన్ భగిరధ ఆధికారులకు తెలిపినా కూడ పట్టించుకొవడంలేదు. వాటర్ ట్యాంక్ చుట్టు పక్కల గల గృహాలకు మిషన్ భగిరధ నల్లా కనెక్షన్ పెట్టకాపోవడం వలన చుట్టుప్రక్కల గృహాల ప్రజలు పైపు లీకుల వద్ద నుండి ప్లాస్టిక్ పైపు ద్వార తమ ఇండ్లలోకి త్రాగునీరును పట్టుకుంటున్నారు. తర్వాత త్రాగు నీరు



విచ్చలవిడిగా వృధాగా పోతుంది. నీరు వృధాగా పోవటం వలన వాటర్ ట్యాంక్ చుట్టు ప్రక్కల పెద్ద గోయ్యిల మారి బురద మయంగా మారింది. ఇదిలా ఉంటె వాటర్ ట్యాంక్ పక్కనె మంచి నీటి బోర్ పంపు మరమత్తుకు నొచుకోకుండా వృదా ఉంది. అ పంపును మరమత్తు చేయించాలని అక్కడి ప్రజలు అంటున్నారు. ఇప్పటికైన సంబదిత అధికారులు స్పందించి ప్రజల సమస్యను పరిష్కరించి, త్రాగునీటిని వృధాగా పొకుండ మరమత్తుపనులు చేపట్టాలి.

# ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ఏటూర్‌నాగారం, జూన్ 01, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఓడవాడలోగల శ్రీ అభయాంజనేయస్వామివారి ఆలయంలో మరియు క్రాస్ రోడ్డు నందు గల భక్త ఆంజనేయ స్వామివారి ఆలయాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు యల్లా ప్రగడ సూర్యనారాయణశర్మ, శ్రీరామ్ శర్మ, భాను ప్రకాష్ శర్మలు వేకువజాము నుండి స్వామివారికి పంచామృతాభిషేకాలు, తమలపాకు పూజలు, సింధూర పూజలు, మరియు అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. హనుమాన్ జయంతి సందర్బంగా ఆలయానికి భక్తజనం పోటెత్తి ఆలయ కమిటీవారు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సహకారంతో ఆలయ కమిటీ వారు మహా అన్నదాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తుల, మాలాదారణ స్వాములు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# ఆగస్టు లోపు రైతుల రుణమాఫీ

## కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల వైఖరి ఎలా ఉంది-ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**కారేపల్లి, జూన్ 1,, ప్రభాతవార్త :**

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ ఆగస్టు లోపు ప్రభుత్వం అమలు చేస్తుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ అన్నారు సింగరేణి మండలంలో శనివారం సుడిగాలి పర్యటన చేసి పలు కార్యక్రమంలో పాల్గొననఆనరు సామ్య తండాలో బానోతు రాందాస్ ఇంటి వద్ద తేనీరు సేవించని అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన విద్యుత్తు సరఫరా సమస్య పరిష్కరిస్తామన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పరిసాలనపై మండల ప్రజల వైఖరి ఎలా ఉంది అని వైరా ఎమ్మెల్యే నాయకులు కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తోందని, ఈ కాస్త సమయంలోనే ఎన్నికల హామీలు అమలు చేస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తోందని తెలిపారు. రైతులకు రైతుబంధు అందించడం జరిగిందని, ఆగస్టు 15 కానుకగా రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తన నియోజకవర్గంలో పోడు భూములలో ఐదు వేల బోర్లు వేయించానని అన్నారు. తాను ఇప్పటివరకు మండల అభివృద్ధికి శక్తి వంచన



లేకుండా కృషి చేస్తున్నానని, ఇంకా మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తున్నానన్నారు. కారేపల్లి మండలంలోని ఎర్రబోడు గ్రామంచాయతీలో పోడు సమస్యలకు, ఎన్నికల కోడ్ అనంతరం శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రయత్నిస్తానన్నారు. ఎలక్షన్ కోడ్ అనంతరం మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలను సందర్శించి, సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ కారేపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయ (సంత) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ టోనీ, గోపాల్ నాయక్, తాజుద్దీన్, నాయకులు గుగులోత్ భీముడు, గమిడి నరసింహారావు, సట్టు వీరభద్రం, మేదరి రాజా, మహిళా నాయకురాలు గుగులోత్ నాగవేణి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కోయ్యగూడెం నుంచి బొగ్గు రవాణ కొనసాగించాలని ఇఫ్టూ వినతి

**ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త1:**

కోయ్యగూడెం నుంచి ఇల్లందు సీఎస్‌పీకి బొగ్గు రవాణ ఏదావిధగా కొనసాగించాలని ఇఫ్టూ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం నాయకులు డివైజీఎం మోహన్‌రావును శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ అసంఘం నాయకులు మాట్లాడుతూ, సమస్య ఏదైన బొగ్గుఉత్పత్తి రవాణ విషయంలో సింగరేణి యజమాన్యం ఎందుకు మౌనంగా ఉంటుందో చెప్పాలన్నారు. రవాణ విషయంలో వస్తున్న ఆరోపణల విషయంలోయజమాన్యం సమాధనం చెప్పాలన్నారు. టెండక్ దక్కించుకున్న యజమాని ఎందుకు బొగ్గు రవాణ చేయటంలేదో సదరు సంస్థ యజమాని సైతంముందుకు రావాలన్నారు. తక్షణమే ఈ గొడవలకు తెరదింపి దీని పై అదారపడే ప్రయివేట్ కార్మికులకు ఉపాధి కలిపించాల న్నారు. వినతి పత్రాన్ని అందజేసినవారిలో తోడేటి నాగేశ్వరరావు, సాంరగపాణి, వెంకటేశ్వర్లు, సుదాకర్, అ ఒజయ్య పాల్గొన్నారు.

# పంచాయితీ స్థలాల ఆక్రమణ " కధనానికి స్పందన

## ఆక్రమణ దారులను తొలగించిన కార్యదర్శి

## " వార్త " ఎఫెక్ట్

**దమ్మపేట రూరల్ ,జూన్ 1 ప్రభాతవార్త**

వార్త దినపత్రికలో శుక్రవారం ప్రచురించిన " పంచాయితీ స్థలాల ఆక్రమణ " వార్త కధనానికి పంచాయితీ కార్యదర్శి శనివారం స్పందించారు. లక్షల రూపాయల విలువైన స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు పాగాలు వేస్తూ దురాక్రమణకు పాల్పడుతున్నారని, చిరు వ్యాపారులకు అద్దెలకు ఇస్తే పంచాయితీ ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని ప్రభాతవార్త లో ప్రచురించిన విషయం జిల్లా అధికారుల దృష్టికి చేరింది. జిల్లా పంచాయితీ అధికారి ఆదేశానుసారం పంచాయితీ స్థలంలో ఉన్న ప్రైవేట్ వ్యక్తుల సామాగ్రిని తొలగించారు. ఇతరత్రా స్థలాన్ని ఆక్రమించుకున్నవారికి తగిన విధంగా మందలించారు. త్వరలోనే అట్టి స్థలానికి చుట్టూ ఫెన్సింగ్ వేసే ఉద్దేశ్యం ఉన్నట్లు పంచాయితీ సిబ్బంధి పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై సామాజిక స్పృహతో తమ పాత్రికేయ



వార్త

.పంచాయతీ స్థలాల ఆక్రమణ -పట్టించుకోని అధికారులు

వృత్తికి న్యాయం చేయడం పట్ల, పంచాయితీ స్థలాన్ని కాపాడటానికి సహకరించడం పట్ల వార్త దిన పత్రిక యాజమాన్యానికి, స్థానికంగా ఉన్న పాత్రికేయునికి కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## రేగళ్ళగుంపులో సోలార్ లైట్‌ల ఏర్పాటు

**అశ్వారావుపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త:**

సమరిటన్స్ ఫర్‌ది నేషన్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రేగళ్ళగుంపు గొత్తికోయల గ్రామంలో సోలార్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గొత్తికోయలకు ఉపయోగ పడే విధంగా ఎస్ ఫౌండేషన్ వారి సహకారంతో గ్రామంలో వీధి దీపాలను శనివారం ఏర్పాటు చేసి ప్రారంభించారు. సంస ్థ మారుమూల ప్రాంతాలను ఎంచుకొని వారికి కావల్సిన అవసరాలను గుర్తించి వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో సోలార్ లైట్‌లు ఏర్పాటు చేయడం పట్ల గొత్తికోయల కుటుంబాల వారు సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఫౌండేషన్ సిఎస్ఆర్ టీం, సమరిటర్స్ ఎన్‌జిఒ టీం, అశ్వారావుపేట పవన్ కల్యాణ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# నూతన చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణ, అవగాహన తప్పనిసరి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-జులై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలు...**

**-విడతల వారీగా జిల్లా పోలీసులు అందరికి శిక్షణ అందజేత...**

**-సిబ్బంది నూతన చట్టాలను నేర్చుకోవాలనే తపన కలిగి ఉండాలి...**

**-శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి సూచనలు చేసిన ఎస్పీ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జూలై 1, 2024 నుడి దేశవ్యాప్తంగా నూతన చట్టాలను అమలు కానున్న సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులకు అవగాహన కార్యక్రమాలను, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పోలీసులు అందరికి విడతల వారీగా నూతన చట్టాలపై శిక్షణను అందిస్తున్నట్లు తెలియజేశారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని సూచనలు చేయడం జరిగింది. దేశంలో న్యాయ వ్యవస్థలోని చట్టాలను మార్చేందుకు తీసుకొనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించిన నూతన మూడు చట్టాలు -భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్షా అధినియం-2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ముఖ్యంగా నూతన చట్టాల నందు మారిన సెక్షన్స్ మరియు చాప్టర్లను ప్రతి ఒక్కరికి క్లుప్తంగా వివరించి తెలియజేయాలని సూచించారు. మారిన చట్టాలను అనుగుణంగా కేసులను నమోదు చేసే విధంగా పూర్తిగా సంసిద్ధమై ఉండాలని అన్నారు. నూతన



చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తిగా ప్రతి ఒక్క పోలీసు అధికారికి, సిబ్బందికి అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలనే తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు, చేర్పులు చేశారని అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్దతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందని, ఎస్పి అన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని ఎస్పి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నారాయణ నాయక్, డిసిఆర్‌బి, ఎస్‌బి ఇన్స్పెక్టర్లు, రామకృష్ణవసంత్ కుమార్, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం, కిరణ్, శ్రీకాంత్ జిల్లా పరిధిలోని ఎస్ఐలు, కోర్టు డ్యూటీ అధికారులు, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా వేసవి దుక్కులు



**-పొలం పనుల్లో రైతన్న బిజీబిజీ**

**-పొలాలు శుభ్రం చేయటం**

**-లోతు దుక్కులు దున్నకాలు ప్రారంభం**

పరకాల-ప్రభాతవార్త



ఈ ఏడాది వానాకాలం పంటలకు అనుకూలంగా ముందస్తు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేస్తుండడంతో రైతులు వ్యవసాయ పొలాలను దుక్కిదున్ని చదును చేసుకుంటున్నారు.15 రోజుల కిందట డివిజన్ వ్యాపంగా మోస్తరు నుంచి భారీగా కురిసిన వర్షాలు సైతం రైతన్నలకు కలిసి వచ్చాయి.ఆయా గ్రామాల్లో రైతులు తమ అనుకూలతను బట్టి ఎద్దుల నాగలి,ట్రాక్టర్ల సహాయంతో పొలాలను దుక్కిదున్ని సాగుకు సిద్ధం చేస్తున్నారు.వారం రోజుల్లో వచ్చే మృగశిర(మిరుగు) కార్తె వానకాలం సాగుకు అనుకూలం కావడంతో అన్ని గ్రామాల్లో దుక్కిదున్నే పనిలో రైతులు బిజీబిజీ అయ్యారు.ప్రస్తుతం సీజన్‌లో సైతం ఆశించిన పంటలు పండించి వ్యవసాయాన్ని లాభసాటిగా మలుచుకునేందుకు రైతులు కోటి ఆశలతో దేవుడిపై భారం వేసి పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు, మండలస్థాయి అధికారుల సూచనలను పాటిస్తూ వానకాలంలో లాభ సాటి పంటలను సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.రైతులు ఇ ప్ప టి కే పలుమార్లు వేసవి దుక్కులను పూర్తి చేసుకోని వానకాలం పంట సాగుకు రెడీ అయ్యారు.ఈ క్రమంలో వ్యవసాయాధికారులు సైతం వేసవి దుక్కులు లాభాలను రైతులకు వివరిస్తున్నారు.గ్రామల్లో రైతులకు నకిలీ విత్తనాలపై వివరిస్తూ వారిపట్ల అదికారులు కఠినంగా వ్యవహరిస్తూ దాడులు నిర్వహిస్తున్నారు.నకిలీ విత్తనాలు,పురుగుల మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.ఈ క్రమంలోనే ఆయా గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు,పోలీసులు సంయుక్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి నకిలీ విత్తనాలు,ఎరువులు,పురుగు మందుల వాడకం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరిస్తున్నారు.

**లోతు దుక్కులు వల్ల ఎన్నో ప్రయోజనాలు...**

వేసవి కాలంలో లోతు దుక్కులు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని రైతులు, అధికారులు అంటున్నారు.లోతు దుక్కి వల్ల భూమి నీటిని పీల్చుకొవడంతో,భూమిలో నీటి శాతం విలువ ఎక్కువగా ఉంటుంది. దీంతోపాటు భూమి పొరల తెగి అందులో దాగిఉన్న చీడ పీడలు బయటికి వచ్చి ఎండ వేడిమికి చనిపోయి,పురుగులను పక్షులకు మేతగా మారుతాయి. లోతు దుక్కి వల్ల కింద ఉన్న మట్టిపైకి వచ్చి,పూన ఉన్న మట్టి కింద పోవడంతో భూమి సాంద్రత పెరిగే అవకాశం ఉంది.అందుకే ప్రతి ఏటా పంట పూర్తి అయిన తర్వాత వేసవికాలంలో లోతు దుక్కులు దున్నా లని రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

**పొలాలు శుభ్రం చేయటం...**

గత సీజన్‌లో సాగు చేసిన పంట పొలాల్లో పంట విశేషాలు తొలగించడం,ఎ౦లాలను శుభ్రం చేసి ఎప్పుడు వర్షం పడితే అప్పుడు దుక్కులు దున్నుకోవడానికి సిద్ధం చేసుకుంటున్నారు.జూన్ మొదటి వారంలో వర్షాలు పడితే పత్తిపంట సాగు చేయడం కోసం వారం నుండి రైతులు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు.ఈ విధంగా వ్యవసాయ పనులు మండలంలో ముమ్మరంగా సాగుతున్నాయి.

## నకిలీ పత్తివిత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

రఘునాథపల్లి, ప్రభాతవార్త :

ఫర్టిలైజర్‌షాపు యజమానులు ఎవరైనా రైతులకు నకిలీ పత్తివిత్తనాలు అమ్మినా అలాంటి సాపు యజమానులపై పీడీయాక్టు నమోదు చేస్తామని అధి కారులు హెచ్చరించారు. శనివారం మండలకేంద్రంలోగల ఎనిమిది ఫర్టిలైజర్ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ బృందం ఆకస్మికంగా తనిఖీ నిర్వ హించారు. తనిఖీల్లో భాగంగా పత్తి విత్తన ప్యాకెట్లు, ఫర్టిలైజర్‌షాపు లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, రైతు రిజిస్టర్, ఇన్వాయిస్, బిల్‌బుక్స్, సోర్స్ సర్టిఫి కెట్‌లను అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు, ఎరువుల విక్రయాలకు సంబంధించిన రశీదును రైతులు విధిగా అడిగి తీసు కోవాలన్నారు. పంట చివరి వరకు రైతులు పత్తివిత్తనాలకు సంబంధించిన రశీదుతోపాటు విత్తన ప్యాకెట్‌ను సైతం భద్రపర్చుకోవాలని సూచించారు. రైతులు లూజ్ పత్తివిత్తనాలు జోలికి వెళ్లవద్దని అధికారులు తెలిపారు. ఫర్టిలైజర్ షాపు యజమానులు ఎరువులుగానీ విత్తనాలు గానీ ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మరాదని అధికారులు ఆదేశించారు. ఫర్టిలైజర్ షాపు యజమానులు పత్తివిత్తనాలు బ్లాక్ మార్కెట్‌కు తరలించినా, రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టినా అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని అధి. కారులు ఆదేశించారు. ప్రతీ ఒక్క ఎరువుల షాపు ముందు స్టాక్‌బోర్డును కని పించేలా పెట్టాలని అధికారులు తెలిపారు. తనిఖీల్లో తహసీల్దార్ పురం యుగంధర్, ఎస్ఐ డి.నరేష్, మండల వ్యవసాయాధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



## జిల్లాలో విచ్చల విడిగా గుట్కా అమ్మకాలు

**-అధిక ధరలతో సొమ్ముచేసుకుంటున్న వ్యాపారస్థులు**

**గుట్కాలు తినడం వల్ల కాన్సర్ వస్తుంది....**

**-ఒక్కో పాకెట్ మీద అధనంగా రూ.50నుండి 100పైగా అమ్మకం**

**-చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు**

మహబూబాబాద్, ప్రభాతవార్త




ఇటీవల ప్రభుత్వ నిషేదించిన గుట్కా, పాన్‌భార్, అంబర్‌ల దందా జిల్లాలో జోరుగా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. వీటిని కొందరు మహారాష్ట్ర నుండి తెప్పించి మరికొందరు హైద్రాబాద్ అడ్డాగా చేసుకొని అక్కడి నుండి వివిధ జిల్లాలకు చేరవేస్తున్నారు. మహబూబాబాద్‌కు చెందిన ముగ్గురు,నలుగురు బడా వ్యాపారస్తులు పాకెట్‌లను సరఫరా చేస్తున్నట్లు సమాచారం. అయితే వీరు జిల్లాలోని ఇతర మండలాలకు సప్లై చేస్తున్నారు. ప్రభుత్వ నిషేదాన్ని ఆసరాగా చేసుకున్న వ్యాపారస్థులు ఒక్కో పాకెట్‌పై అధనంగా రూ.50నుండి 100కు పైగా విక్రయిస్తూ సొమ్ము చేసు కుంటున్నారు. అదేంటని ప్రశ్నించగా మా దగ్గర దొరకదు మీరు ఎక్కడైనా కొనుక్కోండని దురుసుగా జవాబు ఇస్తున్నారు. మేము కూడా ఇవ్వాల్సిన వారికి ఎంతో కొంత ముట్ట చెప్పాలి కదా అంటూ దాట వేస్తున్నారు. ప్రజలు ఆరోగ్యానికి ఇవి ఎంతో హనికరం అని ప్రభుత్వం గుర్తించి వాటిని నిషేదిస్తే వ్యాపారులు మాత్రం వాటిని యదేచ్ఛగా విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెల గాటాలు ఆడుతున్నారు. గతంలో కూడా కొన్ని రోజులు నిషేదాజ్ఞలు విదించగా ఆ సమయంలో వ్యాపా రులు లక్షల రూపాయలు వెనకెసు కున్నట్లు సమాచారం. ఇప్పుడు కూడా అదేరీతిలో వ్యవహరిస్తూ ఇతర రాష్ట్రాల నుండి పాకెట్‌లను తెప్పించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మున్సిపాలిటి కేంద్రంలో నెహ్రూసెంటర్‌ను అడ్డాగా చేసుకొని హోల్‌సెల్ కిరాణ దుకాణాల్లో విటిని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. గత కొన్ని రోజుల నుండి అధికారులు ఇలాంటి అక్రమ వ్యాపారాలు చేస్తే పిడియాక్టు నమోదు చేస్తామని హెచ్చరించినా వ్యాపారస్తులు మాత్రం అదేబాటలో నడు స్తున్నారు. అంతేగాకుండా ప్రతి కిరాణ, పాన్‌షాపులో కూడా ఇవి అందు బాటులో ఉంటున్నాయి. సంబం దిత అధికారులు విచారణ చేపట్టి బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను రక్షించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.




## హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయాలను దర్శించుకున్న వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త-సుబేదారి:



శనివారం రోజు హనుమాన్ జయంతి సందర్భంగా టిఆర్ఎస్ మాజీ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పలు హనుమాన్ ఆలయాలను దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీగణపతి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

ప్రభాతవార్త- సుబేదారి:



హను మకొండ సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీలో శ్రీలోక్ష్మి గణపతి దేవస్థానంలో హను మాన్ జయంతి సంద౯ర్భంగా విశేష అభిషేకము, చందన పూజ, ఆకుపూ, విశేష అలం కరణ తమలపాకుల పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పారాణాన్ని పటించి సాయంత్రం పల్లకి ఊరేగింపు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశేష భక్తజనం పాల్గొని భక్తి శ్రద్దలతో పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులతోపాటు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిషేదిత మావోయిస్టుల సమాచారం ఇవ్వండి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జిల్లా ప్రజలు నిర్భయంగా మావోయిస్టుల ఆచూకి సంబంధిత సమాచారం, పోలీసులకు తెలపాలని, మావోయిస్టుల సమాచారమిచ్చిన వారికి నగదు బహుమతి అందిస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో కలిసి ఎస్పి 10 మంది మావోయిస్టుల ఫోటోలతో ఉన్న వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ 10 మంది మావోయిస్టులపై 65 లక్షల నగదు రివార్డు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ...ప్రజలు మావోయిస్టులకు సహకరించవద్దని, పోస్టర్‌లలో ఉన్నవారి గురించి. తెలిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని, గోదావరి పరివాహక ప్రాంతంలో నిఘా పెంచామని, జిల్లాకు సరిహద్దు రాష్ట్రాలైన ఛతీష్ ఘడ్, మహారాష్ట్ర పోలీసులతో సమన్వయంతో పని చేస్తున్నామని, ఏదో ఒక ఘటన చేసి మావోలు తమ ఉనికి చాటుకోవాలనే ప్రయత్నంతో ఉన్నట్లు తమకు సమాచారం ఉందని, అటవీ గ్రామాల్లోని ప్రజలు మావోయిస్టులకు భయపడవద్దని, గ్రామాలకు వస్తే వారి సమాచారం



ఎస్పి భూపాలపల్లి 87126 58100, భూపాలపల్లి డిఎస్పీ 87126 58103, కాటారం డిఎస్పీ 87126 58104 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, లేదా డయల్ 100 కు తెలపాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పి తెలిపారు. మావోలను ఎదుర్కొనేందుకు జిల్లా పోలీసు శాఖ, సాయుధ బలగాలు సిద్ధంగా ఉన్నాయని ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మావోయిస్టులు అజ్ఞాతాన్ని వీడి, జన జీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవనం గడపాలని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నారాయణ నాయక్, రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్, ఎస్సైలు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన ఓరుగల్లు

**-నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం**

**-ఘనంగా ఏర్పాట్లు**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

ఎన్నో త్యాగాలు, ఎన్నో దశాబ్ధాల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన స్వరాష్ట్రం ఏర్పాటై నేటితో పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేడుకలను ఘనంగా జరుపాలని అధికారులను ఆదేశించడంతో ఓరుగల్లులో అధికారులు, తెలంగాణ దశాబ్ధి వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. నేటి ఉదయం ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ, తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం ఆవిష్కరణ జరుపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో ఓరుగల్లు నగరంతో పాటు ఉమ్మడి జిల్లాలోని పల్లెలన్ని వేడుకలకు ముస్తాబయ్యాయి. జిల్లా కేంద్రాలలో కలెక్టర్, నియోజకవర్గాల్లో శాసన సభ్యులు, జిల్లా పరిషత్‌లో జిల్లా పరిషత్ చైర్మన్లు మండల కేంద్రాల్లో ఎంపిపిలు, గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండాను ఎగురవేసే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓరుగల్లు నగరంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పోలీస్ కార్యాలయాలు ప్రతి జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లను గ్రామపంచాయతీలను సైతం విద్యుద్ధీపాల అలంకరణతో ముస్తాబు చేశారు. తెలంగాణ దశాబ్ధి వేడుకలు ఘనంగా జరుపుకొని తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళ్లర్పించనున్నారు. ఈ దశాబ్ధి ఉత్సవాల్లో పార్టీలకు అతీతంగా కవులు కళాకారులు, మేదా వులు, విద్యార్థులు రైతులు, ముఖ్యంగా యువకులు వేడుకల్లో పాల్గొననున్నారు. గ్రామాల్లో సైతం దశాబ్ధి ఉత్సవాలు ఘనంగా జరుపాలని యువత భావిస్తుంది. ముఖ్యంగా కాంగ్రెస్ శ్రేణులు ఈ వేడుకలను విజయవంతం చేయుటకు కాంగ్రెస్ కార్యాలయాల్లో ఏర్పాట్లు చేశారు. వాడ వాడన జెండా ఆవిష్కరణతో పాటు నూతన జాతీయ గీత ఆలపనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించునున్నారు.

# గో అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-శ్రీరామ్ఉదయ్‌కుమార్**

*ప్రభాతవార్త-సుబేదారి:*

సకల దేవతల స్వరూపం గోమాత వేదకాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా హిందువులు భావిస్తారని మెజారిటీ హిందువుల మనోభావాలను కాపాడాలని, గో హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని గోవధ నిషేద చట్టాన్ని అమలు చేయాలని వరంగల్ జిల్లా అడీషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణికి హనుమకొండ జాయింట్ కలెక్టర్ ఏ.వెంకటరెడ్డికి, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్‌పోలీస్ కాజిపేట పుప్పాల తిరుమల రావుకు వినతి పత్రం అందజేశారు. వరంగల్ మహానగరం ఔటరింగ్ రోడ్డు ద్వారా అక్రమంగా చట్టాన్ని ఉల్లంఘించి ఆటోలు లారీలే కాకుండా క్లోజ్డ్ కంటైనర్‌లలో అక్రమ గో రవాణా విపరీతంగా జరుగుతుందని తక్షణమే చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని విన్నవించారు. వరంగల్ మహానగరంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా వందలాది కబేలాలు బహిరంగ ప్రదేశాలలో అక్రమంగా నిర్వహించబడుతున్నాయని, గోహంతుకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరంగల్ మహనగర పరిసర ప్రాంతాలలో గోవద కేంద్రాలలో ఇండ్లలో లేగ దూడలు ఆవులు వధించడానికి సిద్ధంగా ఉన్నాయని ఏకకాలంలో తనిఖీలు చేసి పట్టుకొని గోవులను రక్షించాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోవధ నిషేద చట్టం ప్రకారం గోవులను రక్షించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందు పరిషత్ గోరక్ష విభాగం డిమాండ్ చేశారు. లేనియెడల విశ్వహిందు పరిషత్ బజరంగ్ధల్ గోరక్ష ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ వరంగల్ మహానగర కార్యదర్శి శ్రీరామ ఉదయమ్‌కుమార్, గోరక్ష ప్రముఖ్ నంగునూర్ నాగరాజు, విశ్వవిద్యాలయ ప్రఖండ అధ్యక్షులు ఓంకుమార్, పుప్పాల రాజు, కాజిపేట ప్రఖండ బజరంగ్ దళ్ సంయోజక్ దుపెల్లి అరవింద్, ధర్మాచార్యప్రముఖ్, గూడూరు రాకేష్, మఠమందిర్, ప్రముఖ్ మిట్టపల్లి, శ్రీకాంత్, బజరంగ్ధల్, వరంగల్ సంయోజక్ ఎల్లం భరత్, చాతరాజు, శ్రీకర్‌యాదవ్, బండ రాజు, కొలిపాక కృష్ణ తదితర విశ్వహిందు పరిషత్, బజరంగ్ధల్, గోరక్ష కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలకు సర్వం సిద్ధం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**-రాష్ట్ర అవతరణ వేడుకలకు ముస్తాబైన ఐడిఓసి కార్యాలయం**

**-అతిథుల కొరకు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

పది వసంతాల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా కార్యాలయాలు ముస్తాబయ్యాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అవతరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను విద్యుద్ధీపాలతో అలంకరించి ఆదివారం (జూన్ 2) ఉదయం జాతీయ జెండాలను ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన క్రతువులో అసువులు బాసిన అమరవీరులకు జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం ఉదయం తొలుత నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని, ఆయన సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించనున్నారని తెలిపారు. జిల్లా లోని గ్రామ పంచాయితీల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో వారే జాతీయ జెండాలను ఆవిష్కరించనున్నారు, ఒక్కో ప్రత్యేకాధికారికి రెండు లేదా మూడు పంచాయితీలు ఉంటే వారి స్థానంలో పంచాయితీ కార్యదర్శి జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ భవనాలకు విద్యుద్దీప కాంతులతో అమర్చారు. జూన్ 2 వరకు ఈ వెలుగులు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - 2024 సందర్భంగా జరుగనున్న మినిట్ టు మినిట్ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రకటించారు. ఉదయం 8:42 గంటలకు భూపాలపల్లిలోని అమరవీరుల స్థూపం వద్దకు ఎస్పి వస్తారు. 8:45 గంటలకు భూపాలపల్లిలోని అమరవీరుల స్థూపం వద్దకు కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ భవేష్ మిశ్రా చేరుకుంటారు. 8:47 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్దకు చేరుకోని పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. 8:52 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం నుండి ఐడిఓసి కార్యాలయానికి బయలుదేరుతారు. 8:55 గంటలకు ఐడిఓసి కార్యాలయానికి ఎస్పి చేరుకుంటారు. 8:57 గంటలక ఐడిఓసి కార్యాలయానికి జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ భవేష్ మిశ్రా చేరుకుంటారు. 8:58 గంటలకు జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ భవేష్ మిశ్రా పోలీసులచే గౌరవ వందనం స్వీకరిస్తారు. 9:00 గంటలకు జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు. ఉదయం 9:05 నుండి 9:15 వరకు జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ భవేష్ మిశ్రా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. 9:20 గంటలకు కార్యక్రమం ముగుస్తుంది. ఇట్టి వేడుకల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. ఎలాంటి మినహాయింపు లేదని ఈ విశిష్టమైనటువంటి వేడుకల్లో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.



## వరంగల్ వార్త

# వెలగని విద్యుత్ దీపాలు

*నడికూడ,ప్రభాతవార్త:*





నడికూడ మండల కేంద్రంలో బస్టాంట్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ సెంట్రల్‌లైట్ వెలుగక నెల రోజులవుతున్నా పట్టించుకునే నాదుడే లేరని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.బస్టాండ్ కూడలి వద్ద చీకటి ఉండడం గ్రామానికి వెళ్లే వారు క్రాసింగ్ వద్ద ఇబ్బందులు పడుతున్నారు.

గ్రామంలో అక్కడక్కడా విద్యుత్ స్థంబాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు వెలగడం లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు.సంబందిత అధికారులు పట్టించుకోని విద్యుత్ రాత్రి పూట గ్రామంలో చీకటి లేకుండా విద్యుత్ దీపాలు వెలిగేలా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అమీనాపురం గ్రామాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

*కేసముద్రం, ప్రభాతవార్త*



మండలంలోని అమీనాపురం గ్రామాన్ని మహబూబాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష శనివారం సందర్శించారు. ఆ గ్రామానికి చెందిన ఓ బాలింతరాలు ఆరు మాసాల క్రితం మానుకోట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై విచారణ చేపట్టారు. అమీనాపురంలోని భాధితురాల ఇంటికి వెళ్లిన డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం ఆ గ్రామంలో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎస్‌యుఓ శ్రీనివాస్, సిహెచ్ఓ కృష్ణార్జున, వైద్యాధికారి సురేష్‌లు ఉన్నారు.

## పోచన్నపేటలో భూవివాదంపై డీసీపీ విచారణ



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో సర్వేనంబర్ 422, 423లలో ఏ.26-00మేరకు ఎస్సీలకు చెందిన వారసత్వపు భూవివాదంపై డీసీపీ పీ.సీతారాం శనివారం క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. ఈసందర్భంగా శ్రీపతి లక్ష్మీభర్త మల్లయ్య ఫిర్యాదు చేయగా ఇందులో ఎస్సీల వద్ద నుంచి ఏ.6-00మేరకు బి.సత్యనారాయణ కొనుగోలు చేశారు. ఇందులో భూ విక్రయదారులు, పొజిషన్‌లో ఉన్న 20మంది రైతులు విచారణకు హాజరయ్యారు. జరిగిన భూవివాదంపై ఇంతకుముందు అమ్ముకున్న క్రయవిక్రయాలపై క్షేత్రస్థాయిలో పొజిషన్‌లో ఉన్నవారిని చుట్టుపక్కల రైతులను ఒక్కొక్కరిని పిలుచుకుని జరిగిన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఈసమస్యను మూడురోజుల్లో పరిష్కరింపచేస్తామని, అంతవరకు ఎవరి పొజిషన్ వివాదాలకు దారితీయకుండా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ కె.సతీష్‌కుమార్, పోలీసు సిబ్బంది జమాలోద్దీన్, అనిల్‌కుమార్, రైతులు శ్రీతి నారాయణ, శ్రీపతి ప్రభాకర్, శ్రీపతి నరసింహులు, మల్లయ్య, రమేష్, జంజాల యాదయ్య, శ్రీపతి సౌందర్య, రేణుక, జంజాల వెంకటయ్య,శ్రీపతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేకపూజలు





జనగామ టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :
జనగామ జిల్లాకేంద్రంలోని హనుమాన్ దేవాలయాలలో హనుమజ్జయంతి సందర్భంగా హనుమాన్‌స్వామికి భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని ఉప్పలమ్మ దేవాలయంలోని హనుమాన్‌స్వామికి ఆలయ అర్చకులు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించి స్వామివారికి చందనమువేసి వడమాల, మామిడిపండ్లతో మాల, పలురకాల పూలతో మాలలతోపాటు తమలపాకులమాలలతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించారు.

ఈసందర్భంగా భక్తులు హనుమాన్‌స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా గుండ్లగడ్డలోని శ్రీ ఉమామహేశ్వర గుడిలో హనుమాన్ జయంతి సందర్భంగా అయ్యగారు రాజేష్‌భార్గవ్ ఆధ్వర్యంలో హనుమంతుడికి ప్రత్యేకపూజలు నిర్వహించగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హనుమంతుడికి మల్లెపూలు, తమలపాకులు, ఎర్రగన్నేరు, కనకాంబరాలు, చామంతిలు, సింధూరంతో అభిషేకంచేసి ఆంజనేయసహస్రనామార్చనలతో పాటు అత్యంత ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే స్వామివారికి పూలు, పండ్లు కొబ్బరికాయలు సమర్పించారు. భక్తులు తమలపాకులపై 121సార్లు జైశ్రీరామ్ జైజై శ్రీసీతారామ్ అని రాసి హనుమంతుడికి మాలగా వేశారు. భక్తులు హనుమాన్‌చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో పాటించారు. కార్యక్రమంలో శ్రీను, శ్రీకాంత్, వినయ్, పవన్, అరుణ్ పాల్గొన్నారు.

## ఇల్లందు ఉత్తమ ఉద్యోగులువీరే

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త1:
రాష్ట్ర అవతరణలో భాగంగ ఇల్లందు ఏరియా నుంచి ఇద్దరు ఉత్తమ కార్మికులను ఎంపిక చేసినట్లు అదికారులు శనివారం జేకే ఓసీలో డిప్యూటి మేనేజర్‌గాపనిచేస్తున్న ఆరెం వెంకటేశ్వర్లు,కే ఓసీలో ఫిటర్‌గా పనిచేస్తున్న మహ్మద్ సదాత్ హుస్సేన్‌లు ఎంపికైనట్లు తెలిపారు.ఈ విరు నేడు కొత్తగూడెం సింగరేణిఅధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర అవతర వేడుకల్లో పాల్గొనే సింగరేణి సీఎండీ బలరాంనాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ సన్మాన పత్రం పొందుతారన్నారు.ఇదిఇలా ఉండగ ఉత్తమ ఉద్యోగులు జీఎం ఆనంద్‌తో పాటు ఇతర అధికారులు,కార్మిక సంఘ నాయకులు,తోటి కార్మికులు అభినందనలు తెలిపారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



రఘునాథపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :
హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని కంచనపల్లి గ్రామంలో శనివారం హనుమాన్ దీక్ష భక్తులు ప్రజలు పెద్దఎత్తున హనుమాన్ గుడివద్ద ప్రత్యేకపూజలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. హనుమాన్ భక్తులు ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు వెళ్లారు. మరికొంతమంది జై హనుమాన్ జైజై హనుమాన్ అంటూ గ్రామంలో వాడవాడలో తిరిగారు. ఈసందర్భంగా ప్రజలకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఉపేందర్‌శర్మ నేపథ్యంలో స్వాములు నాగులగోని నాగేశ్వరరావు, సూర్యప్రకాష్, కమిటీ గౌరవ అధ్యక్షులు కిషన్‌రావు, ప్రముక డాక్టర్ రంగోజు ఈశ్వరయ్య, ప్రదీప్‌కుమార్, మహేందర్, ఐలయ్య, మేకల శ్రీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థికసాయం అందచేసిన ఫోటోగ్రాఫర్స్



పాలకుర్తి, జూన్ 1 ప్రభాతవార్త :
పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ ఎలిగేటి సోమన్న బైక్ ప్రమాదంలో గాయపడగా పరామర్శించిన మండల ఫోటోగ్రాఫర్లు రూ.10వేలు ఆర్థికసాయంను అందచేశారు. ఈకార్యక్రమంలో జీడీ సంజయ్, బొమ్మగాని ప్రదీప్‌కుమార్, రాపోలు రామ్‌లక్ష్మణ్, గజ్జిరాజు, గుడికందుల నరేష్, శ్రీకాంత్, మహేష్, మొగుల ప్రదీప్, శేఖర్, మధుబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య, వెదురు సహకారసంఘాల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల

జనగామ టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :
జనగామ జిల్లాలోని సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర సహకార సంఘాల ఎన్నికల అథారిటీకి సమర్పించాలని జనగామ జిల్లా సహకార అధికారి వై.రాజేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 8 మత్స్య సహకార సంఘాలకు, ఒక వెదురు పారిశ్రామిక సహకార సంఘాలకు ఎన్నికలను తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఈనెల 3నుంచి 25వరకు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కాలపరిమితి ముగియబోయే ఇతర సహకార సంఘాలు వారియొక్క సంబంధిత ఫంక్షనల్ రిజిస్ట్రర్లు, వారి సంఘాల ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, హైదరాబాద్ వారికి సమర్పించాలని పేర్కొన్నారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్‌పురస్కార్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :
ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్‌పురస్కార్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమాధికారి జె.జయంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 05నుంచి 18ఏళ్ల లోపు బాలబాలికలు వివిధ రంగాలలో సాహసం, ధైర్యసాహసాలు, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, కళలు అండ్ సంస్కృతి తదితర అంశాలలో ప్రతిభ కనబర్చిన బాలబాలికలు 2024సంవత్సరానికి గాను ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కారాలను భారత ప్రభుత్వం ప్రధానం చేయనున్నట్లు జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమాధికారి జె.జయంతి తెలియచేశారు. ఈ దరఖాస్తులను ఆన్‌లైన్ వెబ్‌సైట్‌నందు జూలై 31, 2024తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. అంతేగాకుండా మరిన్ని వివరాలకు జిల్లాకేంద్రంలోని సూర్యాపేట రోడ్డులోగల కలెక్టరేట్ జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, జిల్లాబాలల పరిరక్షణ విభాగం, బాలరక్షా భవన్, గ్రౌండ్‌ఫ్లోర్ నంబర్ జి6లో సంప్రదించాలని తెలిపారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేటు పాఠశాలలు




### చర్యలు తీసుకోవాలని డీఈవోకు ఏబీవీపీ వినతి

జనగామ టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :
జనగామ జిల్లాకేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పేరుతో విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారని ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈఓ కె.రామును కలిసి వినతిపత్రం అందచేసినట్లు ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి తెలిపారు. ఈసందర్భంగా హృతిక్‌సాయి మాట్లాడుతూ జనగామలో ప్రైవేటు పాఠశాలలు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌ను వారి పాఠశాలల్లోనే తీసుకోవాలంటూ విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ వారి తల్లిదండ్రులనుంచి విచ్చలవిడిగా దోపిడీకి ఎగబడ్డారని ఆరోపించారు. గవర్నమెంట్ నామ్స్‌కు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతున్నటువంటి పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అలాగే వాటి గుర్తింపు రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. కాగా, ఈ విషయమై డీఈవో స్పందించి అన్ని పాఠశాలలకు నోటీసు పంపిస్తానని తెలిపారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కారనయవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తిక్, చిలేవరు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



పాలకుర్తి, జూన్ 1 ప్రభాతవార్త :
పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం హనుమాన్‌జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్షేత్రపాలకుడు అయినటువంటి శ్రీభక్తాంజనేయస్వామి వారికి హనుమాన్ జయంతి ఉత్సవంలో భాగంగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, మూల విరాట్‌కి పంచామృత చందన అభిషేకములు, స్వామివారికి తమలపాకులు, పుష్పాలంకరణ, వడమాలతో అష్టోత్తర అర్చన అదేవిధంగా ఉత్సవ మూర్తికి విశేష అభిషేకములు, మన్యుసూక్త విధాన మూలమంత్ర హవనము, పూర్ణాహుతి నీరాజన మంత్ర పుష్పములు తీర్థప్రసాద వితరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్య సాధనలో ఇల్లందు ముందజ : జీఎం

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త1:
మే నెలలో ఇల్లందు ఏరియాకు కేటాయించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనలో ఏరియా ముందజలో ఉన్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు.ఈ మేరకు శనివారం అయన విడుదల చేసిన ప్రకటనలో ఉత్పత్తి వివరాలను వెల్లడించారు.నిర్ధేశిత ఉత్పత్తి లక్ష్యం 3.46లక్షల టన్నులుకాగా 3.22 లక్షలటన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు.ఈ బొగ్గును రైల్వే,రోడ్డు మార్గంలో రవాణ చేసినట్లు తెలిపారు.సంస్థ రక్షణతో కూడిన ఉత్పత్తికే ప్రాధాన్యతఇస్తున్నారు. ఇదిఇలా ఉండగ నేడు జరుపుకోనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవానికి సంబందించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.సింగరేణి అధ్వర్యంలోనిర్వహించే ఈ వేడుకలకు కార్మికులు,కార్మిక కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన వేసవి కబడ్డీ రెజ్లింగ్ క్రీడా శిక్షణ శిబిరాలు

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ అండ్ చైర్ పర్సన్ వరంగల్ జిల్లా, జిల్లా యువజన, క్రీడల అధికారిని టీవీఎల్ సత్యవాణి ఆదేశాల మేరకు మే 1వ తేది నుండి గత నెల రోజులుగా మినీ స్టేడియం నర్సంపేటలో కొనసాగిన వేసవి కబడ్డీ, రెజ్లింగ్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నర్సంపేట స్టేడియం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేడియంలో త్వరలోనే రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, నీటి సదుపాయం, టాయిలెట్స్, లైటింగ్, సదుపాయం కల్పిస్తామని క్రీడాకారులకు



వాకర్స్ కు కావలసిన సౌకర్యాలు సదుపాయాలను క్రీడాశాఖ అభివృద్ధికి, క్రీడల అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తామని తెలిపారు. నెల రోజుల శిక్షణలో పాల్గొన్న కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టీవీఎస్ సత్యవాణి పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ కమిటీ కన్వీనర్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ వరంగల్, వరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## యూట్యూబ్ శివారెడ్డి ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త*



తెలంగాణ స్టేట్ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేషంగౌడ్‌పై నిరాదారమైన ఆరోపణలు చేసిన యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ శివారెడ్డి వెనక్కి తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట మండలం సర్వాపురం గౌడ సంఘం భవనం ఆవరణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్షణ పథకం క్రింద 2400 కోట్లు మంజూరు చేయక ముందే వెంకటేశంగౌడ్ 150 కోట్లు స్వాహా చేశాడని శివారెడ్డి ఆరోపించడం సరికాదన్నారు. అనగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడే వెంకటేశంగౌడ్ పదేళ్లుగా నియామకాలు లేని యూనివర్సిటీ వీసీ కోసం సిర్చ్ కమిటీలు ఏర్పాటు చేశాడన్నారు. ఉపాధ్యాయులకు ఇబ్బందిగా ఉన్న 317 జీవోను ప్రక్కన పెట్టాడని పేర్కొన్నారు. ఇప్పటికైనా వెంకటేశంగౌడ్‌పై ఆధారం లేని ఆరోపణలు ఏసిన శివారెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్దార్ సర్వాయిపాపన్న వారసులైన గౌడ్‌లు బట్టలూడదీసి కొడతామని రమేష్‌గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయులు గంప రాజేశ్వర్‌గౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, పట్టణ అద్యక్షులు గండి గిరి గౌడ్, చెన్నారావుపేట కన్వీనర్ గొడిశాల మల్లయ్యగౌడ్, ఖానాపురం మండలం అధ్యక్షులు మేరుగు గంగాధర్‌గౌడ్, సట్ల సురేష్‌గౌడ్, గుర్రం కృష్ణమూర్తిగౌడ్, సట్ల సంతోష్‌గౌడ్, దొమ్మటి శ్రీనివాస్‌గౌడ్, బూర్గు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్తీవిత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు: సిఐ రమణమూర్తి

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త*

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక సిఐ రమణమూర్తి తెలిపారు. శనివారం వ్యవసాయ శాఖ అధికారితో పాటు పట్టణంలోని పలు విత్తన షాపులను తనిఖీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ విత్తనాలపై విస్తృతమైన తనిఖీలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ అధికారి, కలెక్టర్‌ల ఆదేశం మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎవరైనా షాపు యజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు విత్తనాల షాపు వివరాలు, రశీదు బుక్కులు, పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త*



ప్రభుత్వ నియమాలు పాటించని నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఏబిఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి అల్వాల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ శాఖలో ఖాళీలు ఉన్న పోస్టులను భర్తీ చేయడం గురించి గత నెల 19వ తారీఖు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నర్సంపేట మెడికల్ కళాశాల ప్రినిపాల్ డాక్టర్ కిషోర్, నర్సంపేట మెడికల్ కళాశాల 12 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అట్టి నోటిఫికేషన్ చూసి నర్సంపేట డివిజన్లోని వివిధ మండలాల నిరుద్యోగులు అర్హత ఆధారంగా దరఖాస్తు చేసుకోగా గురువారం రోజు మెరిట్ మరియు ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేయడం సహజం, కానీ నర్సంపేట మెడికల్ కళాశాలలో దానికి భిన్నంగా అదనంగా, 20 పోస్టులనకు ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా మెడికల్ కశాళాల ప్రిన్సిపాల్ మరియు ఏజెన్సీ వాళ్లు ఎంపిక చేయడం నిరుద్యోగులు అశ్చర్యానికి గురైన సంఘటన నర్సంపేట మెడికల్ కళాశాల ఉంది. అంటే జిల్లా కలెక్టర్ ఆదేశాలు సైతం పాటించకుండా ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా 20 పోస్టులను భర్తీ చేయడం తీరు నిరసిస్తూ మెడికల్ కళాశాల ముందు నిరసన చేయడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆదేశాలు పాటించని నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ తక్షణమే సస్పెండ్ చేసి ఎలాంటి నోటిపికేషన్ లేకుండా 20 పోస్టులు భర్తీ చేసిన వాటిని రద్దు చేసి నోటిఫికేషన్ విడుదల చేసి మళ్లీ ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సిందిగా డిమాండ్ చేశారు. లేని పక్షాన విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు, సాయి, ప్రశాంత్, భూషన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు విత్తన షాపుల తనిఖీ

*ఖానాపురం, జూన్ 1, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పలు విత్తన షాపులను మండల వ్యవసాయాధికారి బోగ శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు. మండలం మొత్తంలో ప్రస్తుతం ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, ఖానాపురంలో పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు 265 సంచులు(80 క్వింటాళ్లు) (జీలుగ) మినహా, ఇంకా ఎక్కడ విత్తనాలు రాలేదని తెలిపారు. అలాగే షాపుల్లో విత్తన డీలర్లు కేవలం, ప్రభుత్వం అనుమతితో ఉన్నటువంటి విత్తనాలు మాత్రమే రైతులకు విధిగా బిల్లు ఇస్తూ, గరిష్ట అమ్మకపు ధరను మించకుండా మాత్రమే అమ్మాలని సూచించారు. సీలు ఉన్నటువంటి విత్తన సంచిలను మాత్రమే రైతులకు విక్రయించాలని, లూజు సంచులను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మకూడదని తెలిపారు. విత్తన చట్ట నిబంధనలకు లోబడి మాత్రమే రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, లేకపోతే విత్తన చట్టమును అనుసరించి తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఎవరికైనా విత్తన నాణ్యతపైన సందేహ నివృతి కొరకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. రెవిన్యూ శాఖ ఉద్యోగి ఐలేష్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ సారయ్య, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రఘుపతి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## అఖిల భారత రైతు సంఘం ఏఐపికెేసీ వ్యవసాయ కార్మిక సమస్యలపై డిఏఓకి వినతిపత్రం

*నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త*



అఖిల భారత రైతు సంఘం ఏఐపికేసీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నర్సంపేటలో సమావేశం నిర్వహించి ,రైతాంగ,వ్యవసాయ కార్మిక సమస్యలపై నర్సంపేట ఆర్‌డిఓ కార్యాలయంలో డిఏఓ శ్రీనివాస రావుకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అధ్యతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన చిర్రా సూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలోనే స్వామి నాథన్ కమిషన్ సిఫారుసులు అమలు చేసి రెండింతలు ఆదాయం తెచ్చి పెడతామని హామీ ఇచ్చి రైతులను మోసం చేసిందన్నారు. వినతిపత్రం ద్వారా ప్రభుత్వాన్ని క్రింది డిమాండ్లు చేయడం జరిగింది. దళిత, గిరిజన, సన్నకారు రైతులకు ఉచితంగా అందించాలి. స్వామినాథన్ సిఫారసులు అమలుచేసి, అమలు పరుచాలి. స్వామినాథన్ కమిషన్ సాధించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. క్రిందటి ప్రభుత్వాలు అనేక దశాబ్దాల కాలం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలను, పురుగు మందులు 40శాతం పైగా సబ్సీడీతో ఇచ్చాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి తర్వాత సర్వరోగ నివారిని లాగ రైతు బంధును చూపించి రైతులను మోసంగించిందని అన్నారు. కేవలం బ్యాంకుల్లో అప్పులు తీసుకున్న రైతులకు మాత్రమే పంటల భీమా పథకాన్ని వర్తింపజేశాయన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం రాష్ట్రనాయకులు చిర్రా సూరి, జిల్లా నాయకులు దార లింగన్న, డివిజన్ నాయకులు కుస్మ మల్లేశం, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు, బానోతు జవహర్ లాల్‌నాయక్, జిల్లా నాయకులు మరియు భద్రయ చారీ, రాజేందర్, ఉదయ్ కిరణ్, స్వామి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణి

*చెన్నారావుపేట, జూన్ 1, ప్రభాతవార్త*

మండల కేంద్రం చెన్నారావుపేటలో భక్తులకు స్థానికులకు పండ్లు మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు. శనివారం శ్రీరామభక్త హనుమాన్‌స్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చెన్నారావుపేటకు చెందిన ములుక కళావతి, ఐలయ్య రేవంత్‌కుమార్ కుటుంబం ఆధ్వర్యంలో ప్రజలకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా యోగా గురువు ములుక ఐలయ్య మాట్లాడుతూ ప్రజలు భక్తి భావాన్ని, దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. ప్రజలు సన్మార్గంలో ప్రయాణించి మత సామరస్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వెంగలదాసు రవీందర్, పోలెపల్లి బిక్షపతి, నాంపల్లి చంద్రయ్య, కల్వచర్ల సదానందం, మంకు ప్రధీప్‌రెడ్డి, జున్నుతుల రాంరెడ్డి, మహేందర్‌రెడ్డి, కందగట్ల సాంబయ్య, బూషబోయిన రాజేష్, మంజుల, విజయ, రామక్క, కవిత, తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# మండలంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

## - జై హనుమాన్... జై శ్రీరాం అంటూ నినాదాలు- పలుచోట్ల అన్నప్రసాద వితరణ

జూలూరుపాడు, జూన్ 1 - (ప్రభాతవార్త): మండలంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని వెంగన్నపాలెం, జూలూరుపాడు, పాపకొల్లు, పడమటి నర్సాపురం, కాకర్ల, గుండెపుడి, అనంతారం, సూరారంరం తదితర గ్రామాల్ల హనుమాన్ జయంతి వేడుకలను ఆయా గ్రామాల్లోని దేవాలయాల వద్ద నిర్వహించారు. ఆలయ పూజారులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులచే ప్రత్యేక పూజలతో పాటు హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. పాపకొల్లులో ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం,





అన్నదానం చేశారు. ముందుగా గ్రామంలో భక్తులంతా కలిసి శోభాయాత్ర నిర్వహించారు. పడమటి నర్సాపురం రామాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వైదేహి సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా 108 సార్లు పఠించారు. దేవాలయాల వద్ద జైశ్రీరామ్... జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. పాపకొల్లు ఆలయ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, నవీన్ రాథోడ్, శ్రీనివాసచారీ, శ్రీధర్ నరసింహారావు, దుద్దుకూరి కృష్ణప్రసాద్, వెంకటయ్య, అప్పారావు, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ టెంపుల్‌లో ఘనంగా హనుమాన్ జయంతి

## - కనుల పండువగా స్వామివారి కల్యాణం

కొత్తగూడెం మున్సిపాలిటీ, - (ప్రభాతవార్త): జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని శ్రీ





సుందరకాండ, 58వ సర్గ హోమం, మహాపూర్ణాహుతి అనంతరం తీర్థప్రసాద వినియోగం, ఉదయం 10 గంటలకు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి శ్రీ సువర్చలా అమ్మవారిని ఇచ్చి స్మార్తాగమ సంప్రదాయంగా కల్యాణ మహోత్సవం, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం 6.30 గంటలకు స్వామివారిని, అమ్మవారిని ఒంటె వాహనంపై





వీరాంజనేయస్వామి ఉపాలయంలో శ్రీహనుమజ్జయంతి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. త్రయాహ్నిక కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు శనివారం ఉదయం ఆరు గంటలకు ఆంజనేయస్వామికి విశేష పంచామృత ఫలరసాభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, నాగవల్లి దళార్చన, ఉదయం 9 గంటలకు ఆంజనేయస్వామివారి హోమం, ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో సులోచన దంపతులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, జూన్01, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ప్రాంత కార్య సమితి సభ్యులు వేల్పుల రాజుకుమార్ డిమాండ్ చేశారు. శనివారం సమస్యలతో కూడిన వినతి పత్రంను ఎంఎల్ఎ గండ్ర సత్య నారాయణరావుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో మౌళిక సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థుల కోసం హాస్టల్ వసతి, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, అదే విధంగా డిగ్రీ కాలేజిని ఏర్పాటు చేయాలని కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మైనింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరగా ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నాయకులు వికాస్, శివాజీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజముద్రను మార్చొద్దు

### -మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి

పరకాల,జూన్ 1, (ప్రభాతవార్త)



తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళాతోరణం ,చార్మి నార్‌లను తొలగించొద్దని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర ఉన్న కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌లను తొలగించే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. అమరవీరుల స్థూపం, బతుకమ్మ పెట్టాలనుకుంటే ఉన్న వాటిని తీయకుండా పెట్టొచ్చన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడూ ప్రజల ఆమోదయోగ్యంగా ఉండాలే తప్ప ప్రజా వ్యతిరేకంగా ఉండకుడదన్నారు. పదేళ్లలో ఎన్నో త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో జరగాలన్నారు. చార్మినార్‌ను తొలగించటమంటే ప్రతి హైదరాబాదీని అవమానపర్చినట్టే. ప్రతి ఒక్కరిని అగౌరవపరిచినట్లేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నది ప్రజల బతుకులు మార్చామని, మేలు చేయమని, పథకాలు అమలుచేయమని, ఇలాంటి మూర్ఖపు నిర్ణయాలు విరమించుకోవాలని కోరారు. ప్రజలు, తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంస్కృతికి ప్రతీకగా శాతవాహనులు, కాకతీయులు, బహమనీయులు, కుతుబ్‌షాహీలు, విజయనగర రాజులు, గోల్కొండ నవాబులు పాలించిన కాలంలోని అంశాలను భవిష్యత్తు తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాభిప్రాయం మేరకు లోగోను రూపొందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి తూట్లు పొడుస్తూ సంప్రదాయాలను మట్టిపాలు చేస్తుందన్నారు. ఉద్యమకారుల బలిదానాల మీద ఏర్పడిన రాష్ట్ర లోగోను మార్చే విషయాన్ని ప్రభుత్వం పునరాలోచించి, రాజకీయాలకతీతంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

## మైన్స్, డిపార్ట్‌మెంట్‌లోల సమస్యలపై జీఎంకు వినతి



రుద్రంపూర్, జూన్ 1 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి, జేవీఆర్‌వోసీ, ఈపీ, సీహెచ్‌పీ, మైన్స్, డిపార్ట్‌మెంట్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏరియా జీఎం శాలెంరాజును కలిసి వినతి పత్రాన్ని అందించారు. జేవీఆర్‌వోసీపీ నుంచి మధ్యాహ్న భోజనం వస్తుందని, ఈపీ, సీహెచ్‌పీ ఉద్యోగులు వివిధ ప్లేసులలో ఉండటం వల్ల వారికి భోజనం అందించడానికి, జేవీఆర్ ఓసీ క్యాంటీన్‌లో ప్యాకింగ్ చేసి పంపడం మూలానా యాజమాన్యానికి, కొంత ఖర్చు వస్తుందేమో కానీ, సమయం మిగులుతుందని, నిన్నటి వరకు యాజ మాన్యం ప్యాకింగ్ చేసి ఇవ్వడం మూలాన యాజామాన్యానికి కొంత ఖర్చు వస్తుందేమో కానీ, సమయం మిగులుతుందని, నిన్నటి వరకు యాజ మాన్యం ప్యాకింగ్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీవైజీ ఎం శివకేశవులు, పిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, సీహెచ్‌సాగర్, ట్రెజరర్ భీముడు, కార్యదర్శి విప్లవరెడ్డి, సకినాల సమ్మయ్య, కొమరయ్య, వసంత్, లక్ష్మణ్ రావు, లెనిన్‌బాబు, అమర్‌లాల్, మల్లికార్జున్, మురళి, పాల్గొన్నారు.

## 36వ వార్డులో హనుమాన్ జయంతి



కొత్తగూడెం అర్బన్, జూన్ 1 - (ప్రభాతవార్త): మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. భీమా శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు.

## సింగరేణి ఎస్ఎస్‌వోగా వంగాలశ్రీనివాసరావు

రుద్రంపూర్, జూన్ 1 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా వంగాల శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం జీకేవోసీ సేఫ్టీ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆయన మణుగూరులో సెక్యూరిటీ ఆఫీసర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. సెక్యూరిటీ సిబ్బంది, పలువురు అభినందనలు తెలిపారు.

# నిత్యవసర సరకులను సక్రమంగా పంపిణీ చేయాలి

**-తహశీల్దారు సైదులు**

మరిపెడ,జూన్1,ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న నిత్యవసర సరుకులను కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దారు దొడ్డారపు సైదులు డీలర్లకు సూచించారు. నూతన రేషన్‌డీలర్‌ల సంఘం మండల అధ్యక్షునిగా అనంతగిరి వెంకన్నను ఎన్నుకోగా శనివారం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సైదులును




మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రేషన్‌డీలర్లు సమయపాలన పాటిస్తూ తెల్లరేషన్‌కార్డుదారులకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు. కార్డుదారుల నుండి ఎలాంటి పిర్యాదులు రాకుండా చూడాలన్నారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్, నంద, కిషన్, నర్సింహారావు, దానయ్య, రాము, భద్రయ్య, రామన్న, అన్వర్, మల్లయ్య, శ్రీను, వెంకన్న, బద్దు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## నకిలీ విత్తనాలను అరికట్టాలి

కురవి,జూన్1,ప్రభాతవార్త



గత ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికట్టకపోవడం వల్లనే రైతు ఆత్మహత్యలు జరిగాయని నూతన ప్రభుత్వమైన సమగ్ర విత్తన చట్టాన్ని అమలు చేసి నకిలీ విత్తనాలను అరికట్టాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు గునిగింటి రాజన్న తెలిపారు. శనివారం నల్లపు సుధాకర్, పాపారావుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై పిడియాక్టు నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలను నష్టపోయిన రైతులకు విత్తన కంపెనీలే బాధ్యత వహించాలన్నారు. అనేక మంది రైతులు వలసలు వెళ్తున్నారని రైతుల జీవితాలతో ఆటాడుతున్న విత్తన కంపెనీలను సీజ్ చేయాలని అన్నారు. నూతన ప్రభుత్వమైన రైతులను ఆదుకోవాలని, రైతు రుణమాఫి తక్షణమే అమలు చేయాలని, కౌలు రైతులను గుర్తించి రైతుభరోసా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మల్లిడి కొటయ్య, బుజ్జి, శ్రీను, పుల్లయ్య, వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, బిక్షపతి, వీరన్న, వెంకన్న, జోగియా, ప్రభాకర్‌రెడ్డి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఆకస్మిక దాడులు

**-బోడగుట్టతండాలో కార్డన్‌సెర్చ్**

**-పలువురిపై కేసు నమోదు**

**-ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్**

మహబూబాబాద్,జూన్1,ప్రభాతవార్త

జిల్లాలో గుడుంబా స్థావరాలపై పోలీస్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని బోడగుట్టతండాలో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్, డిపిఈవో బి.కిరణ్‌ల ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ దాడుల్లో సారాయి, బెల్లంపానకాన్ని ధ్వంసం చేసి వాటిని తయారుచేసే వారు 11మందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటుసారాయి వలన తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ఇక నుండి ఎవరు కూడా వాటి జోలికి వెళ్లవద్దని ఎవరైనా మళ్లీ కొనసాగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పిడియాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆగస్టు 31లోగా సారాయి రహిత జిల్లాగా మహబూబాబాద్‌ను తీర్చిదిద్దుటలో ప్రజలందరు సహకరించాలని కోరారు. కార్డన్ సెర్చ్‌లో పోలీస్ అధికారులు డిఎస్పి తిరుపతిరావు, రూరల్ సిఐ సర్వయ్య, ఎక్సైజ్ సిఐలు చిరంజీవి, నాగేశ్వర్‌రావు, వరంగల్ ఎన్‌ఫోర్స్ మెంట్ సిఐ బిక్షపతి, పోలీస్, ఎక్సైజ్ శాఖల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్1,ప్రభాతవార్త



బాడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ తిలక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బడిబాట కార్యక్రమంపై ఏర్పాటు చేసిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమవుతున్నందున మౌలిక వసతుల పనులు పూర్తిచేయాలన్నారు. ఈ నెల 3నుండి 19వ తేది వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు విదిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇంటింటా తిరిగి పిల్లల వివరాలు నమోదు చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఈవోపిఆర్‌డి హరిప్రసాద్, విజయలక్ష్మి, డాక్టర్ మౌనిక, డిపిఎం నళిని, నారాయణ, వివోఏలు, అకౌంటెంట్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శిశుసంక్షేమం అభివృద్ధి కోసం కృషి

నర్సంపేట, జూన్ 1, ప్రభాతవార్త



ఐటిడిఎ సుజాత ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా మహిళా శిశు సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తామని ఐటిడిఎ సూపర్‌వైజర్ ఝాన్సి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి మోతె కళావతి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందు మిషన్‌భగీరథ డీఈ ప్రదీప్‌కుమార్ ఇటీవల మృతిచెందడంతో ఆయన మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ మౌనం పాటించారు. అనంతరం సూపర్‌వైజర్ ఝాన్సీ మాట్లాడుతూ నర్సంపేట మండలంలో 70 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయని వీటిలో 68 మంది అంగన్వాడీ వర్కర్లు పనిచేస్తుండగా రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దీంతో పాటు ఆయాలు కూడా పనిచేస్తున్నారన్నారు. అదేవిధంగా మండలంలో 470మంది గర్భిణీలు ఉన్నారని, 437మంది బాలింతలు ఉన్నారన్నారు. గర్భిణీ బాలింతలకు బాలమృతంతో పాటు గుడ్లు పంపిణి చేస్తున్నామన్నారు. 3 నుండి 6 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఆటపాటలతో విద్యాభాస్యం చేస్తున్నామన్నారు. విద్యాధికారి మాట్లాడుతూ ఇటీవల కాలంలో పల్‌పోలియో నిర్వహించామని కుష్టువ్యాది నిర్మూలన మలేరియా టెస్టులు చేశామన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఉండటం వలన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెవిన్యూ శాఖకు సంబందించి ఆర్ఐ రజాక్ మాట్లాడుతూ మండలంలో 40 రేషన్ షాపులు ఉన్నాయని 22321 రేషన్ షాపులకు సరిపడా రేషన్ బియ్యం అందజేస్తున్నామన్నారు. మిషన్‌భగీరథ ఏఇ సతీష్‌మాట్లాడుతూ వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి రాకుండా గ్రామీణ ప్రాంతాలలో నీటి సరఫరా చేస్తున్నామన్నారు. అదేవిధంగా వ్యవసాయం, పంచాయతీరాజ్, ఐకేపి శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొనగా వెటర్నరి డాక్టర్ విద్య మాట్లాడుతూ పశువులకు సంబందించిన వ్యాదుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపివో సునిల్, పలువురు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో హాజరుశాతం పెంచాలి

**-మండల ప్రత్యేక అధికారి డాక్టర్ సుధాకర్**

మరిపెడ,జూన్1,ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచాలని మండల ప్రత్యేకఅధికారి డాక్టర్ సుధాకర్ అన్నారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రధానోపాద్యాయులు, ఎంపిడివో, ఎంపిఓలకు ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 3నుండి 11వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. గ్రామంలోని ఇంటింటా తిరిగి విద్యార్థుల డేటా సేకరించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆంగ్లమాద్యమంలో మెరుగైన విద్య, పాఠ్యపుస్తకాలు, భోజనం, ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న మరామత్తు పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ నెల 12నుండి పాఠశాలలు పునప్రారంభం అవుతున్నందున అన్ని మౌలిక వసతులు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సైదులు, ఎంపిడివో రేవతి, ఎంపిఓ పూర్ణచందర్‌రెడ్డి, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి, ఏఏపిఎం రాములు, మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్‌వైజర్లు, ఆర్.పిలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు నియంత్రణ చట్టం తీసుకరావాలి

కురవి,జూన్1,ప్రభాతవార్త



ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకరావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గంధసిరి జ్యోతిబసు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టారీతిగా ఫీజులు పెంచుతున్నా అధికారులు మాత్రం మామూళ్ల మత్తులు మునిగిపోతున్నారన్నారు. ఫీజులను ఇష్టారీతిలో పెంచి విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులు స్కూల్ బుక్స్, యూనిఫాం లను ఇష్టం వచ్చినట్లు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. వెంటనే అధికారులు విచారించి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

**-డియంహెచ్‌వో కళావతిబాయి**

మహబూబాబాద్,జూన్1,ప్రభాతవార్త

వైద్యులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. శనివారం బయ్యారం పిహెచ్‌సిని సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిపిహెచ్ఎన్‌వో కావేటి మంగమ్మ, ఆరోగ్యకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**నెల్లికుదురు, జూన్ 1, ప్రభాతవార్త**

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.కాగ మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతోపాటు అన్నధాన కార్యక్రమంను నిర్వహించిన అనంతరం గ్రామంలో వాడవాడల హోనుమన్ శోభాయాత్రను అంగరంగ వైభోవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, గ్రామప్రజలు, హనుమాన్ భక్తులు తదతరులు పాల్గొన్నారు.

**తొర్రూరులో.......**

**తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని పాటిమీద అంజనేయ దేవాలయం తో పాటు పాలకేంద్రం వద్ద ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు చైతన్య శర్మ రాకేష్ షర్మలు భక్తులచే పంచామృతాల అభిషేకములు, గోరత నామర్చానలు చేశారు. భక్తులకు హనుమత్ వైభవంను తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేవి ప్రత్యేక పర్వదినంలు అని ఇలాంటి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిని ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రేవూరి శ్రీనివాస్ పూర్ణచందర్ గంగిశెట్టి రమేష్ గోపారపు చంద్రమౌళి మచ్చ సురేష్, వెంశెట్టి జగదీష్, నాయకులు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో...**

**ఇనుగుర్తి :** మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని లక్ష్మినర్సింహాస్వామి ఆలయంతోపాటు మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఆలయంలో పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్



చైర్మెన్ దీకొండ వెంకన్న, నాల్లం రఘువీర్, వనజపల్లి శ్రీధర్, కొట్టం మహేందర్ రెడ్డి, మిత్తింటి బాలకృష్ణ, బైరు శ్రీనివాస్, పోలొజు సుధాకర్, గండు రమేష్, బైరు యాగదిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నగూడురులో.....**

**చిన్నగూడురు :** మండలంలోని రామాలయంలో హోనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగాణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో గాడిపెల్లి సత్యనారాయణ, శ్రీను, జనార్ధన్, దేశగాని రాములు, బొడపట్ల శంకర్, నర్సయ్యా, రమేష్, శేఖర్, శ్రీను, సతీష్, యాకన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.







# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గోన్న వైరా ఎమ్మెల్యే

**కారేపల్లి, జూన్ 1, ప్రభాతవార్త :**

కారేపల్లి మండలం సామ్య తండా లోని శ్రీ ప్రసన్యాంజనేయ స్వామి దేవాలయం వద్ద శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన వేడుకలలో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. బాణోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో ఆలయ పూజారి కోటా చారి ఎమ్మెల్యే చే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పూజిరి ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ ఆంజనేయ స్వామి దయవలన మండల ప్రజలందరూ సుఖశాంతులతో, భోగభాగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త, సోసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, గుగులోత్ భీముడు, బానోత్ రామచందర్, గుగులోత్ బాబు, గుగులోత్



రాజేష్, వాంకుడోత్ గాంధీ, వాంకుడోత్ రాంబాబు, అజ్మీరా రంజాన్, గుగులోతు బిక్కు, ఆలయ పూజారి భూక్య బాస్యా, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయ సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, ఆలయ ధర్మకర్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు హీరాలాల్, కాంగ్రెస్ నాయకులు దేవ్లా నాయక్, కిసాన్ కాంగ్రెషన మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు మేదరివీర ప్రతాప్ టోనీ, గోపాల్ నాయక్ తాజుద్దీన్, నాయకులు గమిడి నరసింహారావు, సట్టు వీరభద్రం, మేదరి రాజా మహిళా నాయకురాలు గుగులోత్ నాగవేణి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భక్తుల సందడితో హనుమాన్ జయంతి వేడుకలు

**కార్పొరేషన్, జూన్ 1, ప్రభాతవార్త:**

వైశాఖ బహుళ దశమి రోజున హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ఉదయం 4గంటలకు లక్ష్మగణపతి హోమం, పురాబాద్ర నక్షత్ర హోమం, సుదర్శన హోమము అర్చకులు నిర్వహించారు. నగర పాలక సంస్థ పరిధిలో శ్రీరాంనగర్ రోడ్ నెం9లో గల అభయాంజనేయస్వామి దేవాలయంలో





ఉదయం నుండే భక్తులు పాల్గొని హోమాలు, గోత్రనామాలు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

స్వామి వారి పంచామృతబి షేకంకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం 4గంటల నుండి మొదలైన హోమాలకు భక్తుల దంపతులు హాజరై ఘనంగా పూజలు నిర్వహించారు. అభయాంజనేయస్వామికి తమలపాకులతో అలంకరణ పూలమాలతో ఘనంగా పూజలు చేపట్టారు. హజరైన భక్తులకు తీర్ధ ప్రసాదాలు కమిటి సభ్యులు దగ్గరుండి ప్రతి ఒక్కరికి అందేలాగా చూశారు.

## తొర్రూరు వార్త

# ప్రభుత్వ బడుల్లో స్కావెంజర్లను నియమించాలి



**నెల్లికుదురు, జూన్ 1, ప్రభాతవార్త**

ప్రభుత్వ బడుల్లో స్కావేంజర్లను నియమించాలని స్కావెంజర్ల జిల్లా సంఘం అధ్యక్షులు ఇసంపెల్లి సైదులు అన్నారు. శనివారం ఈ మేరకు స్ధానిక ఎంపిడిఓ బాలరాజుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కేంద్రప్రభుత్వం బడుల్లో పారిశుద్ధ్యం కొరకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో బాగంగా 2015లో అతితక్కువ వేతనంతో పాఠశాలల్లో నియమించందని 2020 వరకు ఐదు సంవత్సరాలు పనిచేశామన్నారు. కానీ కరోన సమయంలో లాక్‌డౌన్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల్లో పనిచేసె స్కావెంజర్లను తొలగించి గ్రామపంచాయతీలకు అప్పగించడం వలన పాఠశాలలో పరిశుభ్రత చేయుటకు ఉండే పనుల వలన చేయలేక పోయామన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పాఠశాల నమ్ముకుని పనిచేసిన తమను తొలగించడం వలన తమ కుటుంబాలు వీదినపడ్డామన్నారు. ప్రస్తుతం పాఠశాలలు పున:ప్రారంబమైనందున ప్రభుత్వం విదుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విత్తన షాపుల్లో టాస్కుఫోర్సు తనిఖీలు



**నెల్లికుదురు, జూన్ 1, ప్రభాతవార్త**

మండల టాస్కుఫోర్సు కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం విత్తన షషాపులలో తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మనగ్రోమోర్, ఆగ్రోస్..3లో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ కోడిచింతల రాజు, ఎస్సై క్రాంతికుమార్, మండల వ్యసాయ అధికారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ....షాపుల్లో విత్తనాలను విక్రయించేటప్పుడు రైతులకు రశీదులు ఇవ్వాలని సూచించారు. సంబందిత షాపుల రికార్డులను పరిశీలించి, నఖిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు.

# బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**చిన్నగూడూరు, జూన్1, ప్రభాతవార్త**

మండలంలో ఈ నెల 3నుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడివో రామారావు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలన్నారు. ఇంటింటా తిరుగుతూ విద్యార్థుల వివరాలు నమోదు చేసుకొని బడిలో చేర్పించే విధంగా చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, రవికుమార్, కిన్నెర యాకయ్య, పాపయ్య, కవిత, మాధవి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# మాస్ కుంటలో వైభవంగా ఆంజనేయస్వామి జన్మదిన మహోత్సవం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

శ్రీ ఆంజనేయ సహిత శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం మాసుకుంటలో శ్రీ ఆంజనేయ స్వామి జన్మదిన మహోత్సవం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ పూజారి కృష్ణ పండ, పెరంబుదూర్ శ్రీధర్, అభిలాష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం విగ్నేశ్వర పూజ, మంటపారాధన, రుద్ర సూక్తము, మన్య సూక్త పారాయణము, చతుర్దశ ఆవర్త పూర్వక అభిషేకాలు(14 రకాల ద్రవ్యములు, ఫల పంచామృతాలతో) స్వామివారికి విశేషాలు అభిషేకం జరిగింది. అనంతరం రుద్ర హవనం, మన్య సూక్త హోమాలు నిర్వహించారు. చివరగా సహస్ర నాగవల్లి సహిత సహస్ర నామార్చన(ఒక వెయ్యి ఎనిమిది తమలపాకులతో) స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలు జరిగాయి. పూర్ణాహుతితో పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, ధర్మకర్తలు చింతరాజు, గడ్డం నరేందర్, నీల కృష్ణ, మాజీ మున్సిపల్



చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, కౌన్సిలర్ కిరణ్, డిజిఒ అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి, కొత్త నరసింహ స్వామి, సభ్యులు జెట్లింగ్ కృష్ణ, కొత్త నరసిహ ఆరూరి చందు తదితరులు పాల్గొన్నారు. శ్యాంసుందర్ ఘటాన్ని ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిగింది.

# సబ్ జైలును సందర్శించిన అధ్యక్షులు జయరాజు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఎ.జయరాజు భువనగిరిలోని సబ్ జైలును శనివారం సంద్శించారు. జైలులోని స్థితిగతులు, ఖైదీలకు అందిస్తున్న వసతులు, న్యాయ సహాయం అంశాలపై సమీక్షించి తగు సూచనలు చేశారు. జైలు సందర్శన కార్యక్రమంలో కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత, జైలు పర్యవేక్షణాధికారి పూర్ణచందర్ పాల్గొన్నారు.

**-జూన్ 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్**

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు, యాదాద్రి భువనగిరి డిసిపి ఎం.రాజేషన చంద్ర, డిప్యూటీ కలెక్టర్ జయశ్రీలతో రాజీపడదగు క్రిమినల్ కేసులు, భూసేకరణ కేసుల పరిష్కారానికి తీసుకొంటున్న చర్యలు, జూన్ 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లలో అత్యధిక కేసుల పరిష్కారానికై కృషి చేయాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు అన్ని క్రిమినల్, సివిల్, ట్రాఫిక్ చలాన, ఎక్సైజ్ కేసులు, బ్యాంకు లావాదేవిల, టెలిఫోన్ బకాయిలు, చెక్ బౌన్స్ కేసులు, అన్ని సివిల్ తగాదాలు పరిష్కరించనున్నట్లు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగాణములలో జూన్ 8వ తేదీ ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు.

# అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన కలెక్టరేట్

భువనగిరి ప్రభాతవార్త:



నేడు జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముస్తాబయింది. ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టరు కార్యాలయం ముస్తాబయింది. ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే జాతీయ పతాకావిష్కరణ గావించి పోలీసు గౌరవ వందనం స్వీకరించనున్నారు. అనంతరం ప్రసంగిస్తారు. తొలుత ఉదయం 8:30 గంటలకు జిల్లా కలెక్టర్ భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించనున్నారు.

# పల్లె దవాఖానకు సీలింగ్ ఫ్యాన్ బహుకరించిన మోత్కుపల్లి నవీన్ కుమార్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పారుపల్లి పల్లె దవాఖానకు మోత్కుపల్లి యాదయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు మోత్కుపల్లి నవీన్ కుమార్ సీలింగ్ ఫ్యాన్ శనివారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు మోత్కుపల్లి బాల నరసయ్య, రావుల శ్రీనివాస్, గ్రామ యువకులు జూకంటి జానకిరాములు, భూపతి బాలకిషన్, కడారి శ్రీకాంత్, తాళ్లపల్లి శివాజీ, వైద్య సిబ్బంది చైతన్య, సులోచన తదితరులు పాల్గొన్నారు. మోత్కుపల్లి నవీన్‌ను పలువురు అభినందించారు.



# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

ఆలేరు ప్రభాతవార్త:



దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు కాంగ్రెస్ నాయకులు బీజాన భాస్కర్ అన్నారు. హనుమాన్ జయంతి వేడుకలు పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణ కేంద్రం బీసీ కాలనీలో స్థానిక హనుమాన్ దేవాయలంలో భాస్కర్ దంపతులు ఆకు పూజ, ఆంజనేయ స్వామి చందన హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ దంపతులకు, బాలాచారి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపార వేత్తకు సన్మానం

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గుండు శ్రీశైలంను హనుమాన్ జయంతి సందర్భంగా సన్మానిచారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఉమామహేశ్వర దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని అందజేసి శాలువాతో సత్కరించి వంగపల్లి అంజయ్య స్వామి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు హెచ్ఎ ంటీవీ రిపోర్టర్ గుండు మహేందర్, సత్య రిపోర్టర్ గుండు మధుసూదన్, వార్త రిపోర్టర్ కూల్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-పేద ప్రజలకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 57వ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెసన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, వృద్ధులకు, మహిళలకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పార్లమెంటు సభ్యుడుగా ఉన్న సమయంలో భువనగిరి రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దారని, ఈ ప్రాంతం అన్ని రకాల అభివృద్ధి చెందాలని కృషిచేసిన ఇలాంటి నాయకుడు రానున్న రోజులలో ఉన్నతమైన పదవులు పొందాలని, లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పడగల రేణుకా ప్రదీఫ్, యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి మధు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ముల్లానిషా, మచ్చ నరసింహ, హిరేకర్ శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

సురేంద్రపురిలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం దేవాలయ చైర్మన్ కొండ ప్రతిభ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భగవాన్ హనుమాన్ సువర్చల కళ్యాణ మహోత్సవము భక్తజనుల సమక్షంలో కనుల పండుగగా వేద బ్రాహ్మణులచే నిర్వహించారు. అనంతరం ఆలయం తరపున అన్నదాన కార్యక్రమాన్ని కుందా ప్రతిభ కుటుంబ సభ్యులు ప్రారంభించారు.

# తెలంగాణ అమరులకు ఘన నివాళులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి పట్టణంలో కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్ఛలు సమర్పించి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జడల అమరేందర్ గౌడ్, కొలుపుల అమరేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్, భువనగిరి బీఆర్ఎసన మండల పార్టీ అద్యక్షులు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, అబ్బగాని వెంకట్ గౌడ్, సిద్దుల పద్మ, కస్తూరి పాండు, ఇట్టబోయిన గోపాల్, ఖాజ ఉద్దీన్, ఇక్బాల్ చౌదరి, కుశంగల రాజు, కంకల కిష్టయ్య, పాండు, సుధగాని రాజు, తాడెం రాజశేఖర్, కాజాం ముజీబ్, నాగు, బబ్లూ, సురేష్, సుభాష్, నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

మొదటి పేజి తరువాయి :

ఉన్నారు. ఈ రెండు సంఘటనల్లో పోలీసులు సుమారు రూ. 10 లక్షల విలువైన 310 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, రెండు సెల్‌ఫోన్లు, రూ.లక్ష పదివేలు విలువగల 122 లీటర్ల నిషేధిత గడ్డి మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్





కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. గాంధీనగర్ గ్రామం సంగెం మండలం, వరంగల్ జిల్లాకు చెందిన నిందితుడు కోడూరి శ్రీనివాస్ రావు, తనకు వరసకు మామా అయిన సూర్యపేట జిల్లా, తిరుమలగిరి ప్రాంతానికి చెందిన జనగామల్లేశ్వర్ రావుతో(ప్రస్తుతం పరారీలో ఉన్నాడు) కలిసి, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న గుంటూరు జిల్లా పెద్ద కూరపాడుకు చెందిన ఏటుకూరి సుబ్బరావు వద్ద ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన కోడూరి శ్రీనివాస్ రావు తమ మామతో కలిసి పెద్ద మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కొనుగోలు చేశారు. నిందితులు కొనుగోలు చేసిన విత్తనాలు గ్లయ్యోసెట్ గడ్డి మందుకు తట్టుకోనే శక్తి కలిగి ఉండటంతో పాటు పత్తి దిగుబడి అధికమని, ఎక్కువ మార్లు కలుపు తీయాల్సిన అవసరం లేదని, స్థానిక అధీకృత డీలర్ల వద్ద ఈ విత్తనాలు లభ్యం కావని, తప్పుడు ప్రచారం చేసి రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించేందుకు నిందితుడు శ్రీనివాస్‌రావు తన ఇంటి వద్ద నకిలీ పత్తి విత్తనాలను విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారు.. పోలీసులకు అందిన పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్, సంగెం పోలీసులు సంయుక్తంగా కలిసి దాడి నిర్వహించగా విక్రయాలకు సిద్ధంగా ఉన్న నకిలీ విత్తనాలతో పాటు, ప్రభుత్వ నిషేధిత 50 లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడు శ్రీనివాస్‌రావు అదుపులోకి తీసుకున్నారు. మరో సంఘటనలో సంగెం మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మెంతుల రాజేష్ ప్రభుత్వం పూర్తిగా నిషేధించిన గడ్డి మందుకు ఇంటి వద్ద అక్రమంగా విక్రయిస్తున్నట్లుగా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు నిందితుడి ఇంటిలో తనిఖీ చేయగా 72 లీటర్ల గడ్డిమందును పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

**నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్..**

అన్న దాతను నమ్మించి మోసం నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైన నకిలీ విత్తనాలను, విక్రయించిన, సరఫరా చేసిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ హెచ్చరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే 8712685070 ఫోన్ నంబర్‌కు వాట్సప్ సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ రెండు సంఘటనల్లో నిందితులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్‌లు సార్ల రాజు, ఎస్.రవికుమార్, ఎస్ఐలు నిస్సార్ పాషా, శరత్‌కుమార్, సంగెం ఎస్ఐ నరేష్, ఏఏఓ సల్మాన్ పాషా, మండల వ్యవసాయ అధికారి యాకయ్య, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఏఎస్ఐ ఉప్పలయ్య, హెడ్ కానిస్టేబుల్లు అశోక్, శ్రీనాధ్, మాధవరెడ్డి, కానిస్టేబుళ్లు రాజేష్, భిక్షపతి, సురేష్, సాంబరాజు, నరేష్, కిరణ్, శ్రావణ్, సతీష్, శ్రీనివాస్, నాగరాజు, ఇతర వ్యవసాయ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఇసుక దందా @ రాత్రి

మొదటి పేజి తరువాయి :

అక్రమ ఇసుకరవాణాకు వస్తే అందుకు తత్సంబ ంధాలు ఉన్నటువంటి అధికారులకు సమాచారం ఇచ్చి తమ ట్రాక్టర్లను కేసులు పెట్టిస్తున్నట్లు

**బహిరంగా ఆరోపిస్తున్నారు.**

డివిజన్‌లో ఉన్నటువంటి ఆకేరువాగు పరివాక గ్రామాలు పెద్దవంగర మండలంలో బొమ్మకల్,వడ్డెకొత్తపెల్లి తొర్రూరు మండలంలో మడిపెల్లి, సోమారపుకుంట తండ,కంఠాయిపాలేం,గుర్తూరు నెల్లికుదురు మండలంలో మేచరాజుపెల్లి, ఎర్రబెల్లిగూడెం, నెల్లికుదురు, మధనతూర్తి,భగ్నాతండ, మునిగలవీడు, బ్రాహ్మణకొత్తపల్లి, నర్సింహులపేట మండలంలో జయపురం, కౌంసల్యదేవిపెల్లి చిన్నగూడురు మండలంలో చిన్నగూడురు, ఉగ్గంపెల్లి,ఇసంపెల్లి,జయారం,మన్నెగూడం పరివాక గ్రామాలుగా ఉన్నాయి.ఈ పరివాక గ్రామాల ఆకేరువాగు నుండి రాత్రి మొదలుకొని తెల్లారి ఝూము వరకు అక్రమ ఇసుక తరలింపు వాహానాలు అతివేగంతో పాటు బీరక శబ్దంతో గ్రామాల్లో నిద్రలు ఉండటం లేదంటున్న రోడ్డుకు దగ్గరుగా ఉన్న ఇండ్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు : అక్రమ ఇసుక తవ్వకాలు జరపకుండా భూగర్భజలాల పరిరక్షణకై చట్టవిరుద్ధంగా పాటుపడ్డొని చట్టాలు తెలుపుతున్నా,ప్రభుత్వ వాల్టా చట్టాన్ని ప్రభుత్వంచే సబ్సిడీ పొందిన ట్రాక్లర్ల యజ మానులే ప్రభుత్వ చట్టాన్ని తుంగలో తొక్కడం నేరంకాక మరే మౌతుందని అయా గ్రామాల ఆయకట్టు రైతులు,గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అగ్రికల్చర్ ట్రాక్టర్లుగా కొనుగోలు చేసుకుని కమర్షియల్ ట్రాక్టర్లుగా ఇసుక దందా నడుస్తుంటే సంబందిత ఆర్టీఓ శాఖ తనిఖీ ఏమిచేస్తున్నారని ప్రజలు అడుగుతున్నారు ? లేక అధికారుల అండదండలే ఇసుకాసూరులకు అశీసు ్స(లు)లా..?గా మారాయా అని ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు తాయిలాలతో నిద్రిస్తుంటే మెల్కోని ఉన్న ఇసుకాసూరులు మాత్రం మూడుపువ్వులు ఆరుకాయలుగా అ క్రమ ఇసుకదందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని ప్రజలు వాపోతు న్నారు. అక్రమ ఇసుక దందాకు పాల్పడుతున్న ట్రాక్టర్లు ఆకేరువాగు నుండి





గ్రామాల్లోకి రాగానే గ్రామంలో ఎవ్వరు పట్టుకోకుంటారనే భయంతో మితిమీరినా వేగాలతో పోతన్న స్పీడ్‌కు తమకు ఏమి ప్రమాధాలు జరుగుతా యోననే భయం వేస్తుందని ప్రజలు అందోళన చెందుతున్నారు. అధికారులకు కొంతమంది అక్రమ ఇసుకదారులను పట్టుకోవాలని రంగంలోకి దిగేవరకే సంబందిత ఇసుక ట్రాక్లర్లకు పోలీస్ స్టేషన్ ఏరియాల్లో మాటువేసిన ఇసుక సూరులు చాటుగా గమనించి ఇదిగో ఈ రూట్‌లో సార్‌వస్తుండు,అదిగో సారు ఇక్కడే ఉన్నారు.ఇదిగో మీ గ్రామం వాగువద్దకు వస్తున్నాడని కిందిస్థాయి కొంతమంది అక్రమ ఇసుకదారులతో చేతులు కలిపిన ఉద్యోగులు సమాచారం ఇవ్వడంతో సమాచారం లీకై తప్పించుకుంటూ,సాదాసీదాగా,దర్జాగా అక్రమ ఇసుక తరిలింపుకు పాల్పడుతున్నారని సమాచారం ఇస్తుంటే చూసిన విషయాలు ప్రజల చేవినపడిన గుసగుసల వినిపిస్తున్నాయి.మరికొంతమంది మాత్రము అక్రమ ఇసుక ట్రాక్టర్లు నడుస్తున్నాయని అధికారులకు సమాచారం ఇస్తే,సమాచారం ఇచ్చిన వ్యక్తి పోన్‌నెంబర్‌తో సహా అవుతలి వ్యక్తికి చేరవేస్తున్నారని అది తెలిసిన తరువాత మాకేందుకే అన్నట్లు ఊరుకుంటున్నామని వాపోతున్నారు. అక్రమ ఇసుకరవాణాను నియంత్రణలో ఏవ్వరిది బాద్యత..!: మైనింగ్,రెవిన్యూ,పోలీసు శాఖలలో ఎవ్వరి బాద్యత అని జనం అడుగు తున్నారు.మైనింగ్‌శాఖవారు మాత్రం ఎన్నడు,ఏనాడు కూడ సంబందిత ఇసుక ట్రాక్టర్లును పట్టుకున్నట్లు అనావాల్లు లేవని ప్రజ లంటున్నారు.ఇక మిగిలింది రెవిన్యు,పోలీస్‌శాఖ వారు ఎప్పుడికప్పుడు అప్ర మత్తంగా ఉంటు దాడులు నిర్వహిస్తున్నప్పటికి,సమాచార లీకేజీలతో పూర్తి స్థాయిలో అరికట్టలేకపోతున్నారని అధికారులు వాపోతుండగా,ప్రజలు మాత్రం అధికారులు తల్చుకుంటే ఇసుకదందా ఐనా ఏ దందాఐనా అరికట్ట గలరని వాపోతున్నారు.ఇప్పటికైన సంబందిత శాఖ అధికారులు స్పందించి అక్రమ ఇసుక దందాను అరికట్టాలని కోరుకుంటున్నారు.



# ధాన్యం తూకాలల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

మొదటి పేజి తరువాయి :



దరఖాస్తును పరిశీలించి శనివారం ఆకస్మిక తనిఖీ చేశామని, ఈ తనిఖీల్లో దిగుమతి చేసేందుకు లారీల్లో ఉన్న ధాన్యం బస్తాలను తీయించి రైతుల సమక్షంలో తూకం వేయించారు. తూకంలో ఎలాంటి వ్యత్యాసం లేదని సక్రమంగా ఉన్నదని ఏలాంట అవకతవకలు జరిగి నట్లు గుర్తించలేదని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎక్కడైనా తూకాల్లో అక్రమాలకు పాల్పడితే అట్టి మిల్లులపై కఠిన చర్యలు తీసు కుంటామని ఆయన హెచ్చరించారు. ఎప్పటికప్పుడు తూనికలు కొలతలు శాఖ అధికారులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేందర్, తూనికల కొలతల శాఖ అధికారి శ్రీలత, కాటారం తహసీల్దార్ ఆర్. నాగరాజు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :*



తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జిల్లా అధికారులతో శనివారం సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హైదరా బాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో అమరవీరుల కుటుంబాలు, ఉద్యమ కారుల గౌరవార్థం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నందున జనగామ జిల్లానుంచి 16మంది అమరవీరుల కుటుంబాలను ఐదు వాహానాల్లో తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 102మంది ఉద్యమ కారులు, వారి కుటుంబాలను రెండు ఏసీ బస్సుల్లో ఉదయం 6గంటలకు బయలు దేరనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న అమరవీరుల కుటుంబాలు, ఉద్యమ కారులు అవతరణ వేడుకల్లో పాల్గొనే విధంగా ప్రత్యేకంగా ఆహ్వానించాలని, ఆశాలు, ఏపీఎంలు, డీపీఎంలు, ఆరోగ్యసహాయకులు, అధికారులను నియమించి వారితో పంపాలని సూచించారు. తాగునీరు, ఫుడ్ తదితర అన్ని ఏర్పాట్లతో అత్యంత జాగ్రత్తగా వారిని తీసుకెళ్లి తీసుకరావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఉదయం 9గంటల లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండాను ఆవిష్క రించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్‌దీపాలతో అందంగా అలంకరించాలని పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో ఉదయం 9గంటలకు జాతీయ పతాకావిష్కరణ ఉంటుందని తెలిపారు. అంతకుముందు సమీకృత కలెక్టరేట్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడు కలను పురస్కరించుకుని సమీకృత కలెక్టరేట్ ఆవరణలో చేయాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఏపీసీ అంకిత్‌కుమార్ శంఖ్వార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కార్యాలయ ఆవరణలో పర్యటించి పరిశీలించారు. ఈసందర్భంగా వేడుకలను అట్టహాసంగా సమర్థ వంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, కుర్చీల ఏర్పాటుతోపాటు నీడకోసం టెంట్లు, స్టేజ్, అలంకరణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు తగిన సూచ నలు చేశారు. తాగునీరు తదితర వాటిని కల్పించా లని ఆదేశించారు. ఈ సమీక్షలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఈవో కె.రాము, డీఏవో వినోద్ కుమార్, డీ సీ ఎ స్ ఓ రోజారాణి, ఇతర అధి కారులు తది తరులు పాల్గొ న్నారు.